విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే బోడె

విశాలాంధ్ర-కంకిపాడు : ఉపాధ్యాయుల ఎదుర్కొంటున్న సమస్యలు సీఎం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారాలకు కృషి చేస్తానని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. నూతన సంవత్సర కానుకగా పోరంకిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం ఎస్టీయూ క్యాలెండర్ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా ప్రమాణాలు మెరుగుదలకు ప్రభుత్వం చేస్తున్న క ృషికి ఉపాధ్యాయులు సహకారం అందించాలని కోరారు. మెగా డీఎస్సీతో 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసి ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు పీకా ఇమ్మానియేలు ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్లు ఏ శ్రీనివాసమూర్తి టీవీ కృష్ణమోహన్ కంకిపాడు మండల అధ్యక్ష కార్యదర్శులు సురేష్‌బాబు, సాంబశివరావు జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ పెనమలూరు మండల అధ్యక్ష కార్యదర్శులు ప్రభుకుమార్ వెంకటేశ్వరరావు సొసైటీ ప్రెసిడెంట్ ఇంటూరి నాగేశ్వరరావు, స్వరూపరాజు, రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేల స్థావలపై ఆంక్షలు

విశాలాంధ్ర, కూచిపూడి : ఈనెల 13 నుంచి 15వ తారీకు వరకు జరిగే సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రారంభమైన సంక్రాంతి నెలలో సాదా కోడి పందాలు కాని, కోళ్లకుకత్తి కట్టి వేసే పందేలపై కాని దాడులు నిర్వహిస్తామని కూచిపూడి ఎస్సై పి శిరీష హెచ్చరించారు. ఈ సందర్భంగా గ్రామాలలో కోడిపందాలు లాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామనిశిరీష స్పష్టం చేశారు. ఏటా మొవ్వ మండలంలో కోడిపందాలు నిర్వహించే బరులప్రాంతాలనుపరిశీలించి హెచ్చరికబ్యానరులను ఏర్పాటుచేశామని వివరించారు. సంక్రాంతి పండగ సాంప్రదాయమంటూకత్తులు కట్టికోడి పందాలు, పేకాట, చిత్తు-బోకు లాంటి జూద క్రీడలు నిర్వహిస్తే గేమింగ్ యాక్ట్ 1974 సెక్షన్ 34, జంతుహింసనివారణచట్టం 1960 ప్రకారం చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఇదిలా ఉండగా పందాలకు తయారు చేసే పందెపురాయుళ్లు,కోడి కత్తుల కారణాలపై కూడా నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు

నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండలంలో బుధవారం అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత నూతన సంవత్సర వేడుకలు ఆడంబరంగా నిర్వహించుకున్నారు. మండలంలోని పెదపూడి బేతేలుప్రార్థనామందిరంలో కిక్కిరిసిన క్రీస్తు భక్తుల మధ్య జరిగిన నూతన సంవత్సర వేడుకలలో ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు నిడుమోలు బేతేలు ప్రార్థనా మందిరంలో అశేష భక్తుల నడుమ జరిగిన నూతన సంవత్సర వేడుకలలో ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా సతీమణి వర్ల విక్రమతోకలిసిపాల్గొన్నారు ఈ సందర్భంగా నే న్యూ ఇయర్ కేకులనుకట్ చేసి గ్రీటింగ్స్ తెలిపి 2026 సంవత్సరానికి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమాలలో ఆయా ప్రార్థన మందిరాలపాస్టర్స్‌తో పాటు కూటమి నాయకులు హాజరైనారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర కేకులు కట్ చేసి గ్రీటింగ్స్ తెలిపారు. అలాగేఅయ్యంకిగ్రామంలోని కమ్యూనిటీ హాల్ వద్ద జరిగిన నూతన సంవత్సర వేడుకలలో సైతం శాసనసభ్యులు టిడిపి నేతలతో కలిసి పాల్గొన్నారు.

మోపిదేవిలో....

నూతన సంవత్సర వేడుకలు అవనిగడ్డలో మండలి బుద్ధ ప్రసాద్ కార్యాలయంలో మోపిదేవి జడ్పీటీసీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మెడబలిమి మల్లికార్జునరావు, మోపిదేవి పీఏసీఎస్ ఛైర్మన్ వరుచూరి శ్రీనివాస రావు గురువారం అవనిగడ్డలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ లను కలిసి పుష్పగుచ్ఛం అదజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

5న ఉపాధిపై గ్రామసభలు

విశాలాంధ్ర-కూచిపూడి : కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన ఉపాధి హామీ కొత్త చట్టం వికసిత్ భారత్‌జి రామ్ జి పై ఈనెల 5వ తారీఖున ఉయ్యూరు క్లస్టర్ పరిధిలోని అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఉయ్యూరు క్లస్టర్ ఏపీ డి కే లక్ష్మీరెడ్డిపేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచుల అధ్యక్షతన కొనసాగే 125 రోజుల ఉపాధి హామీ పైనిర్వహించేసభలకు ఫీల్డ్ అసిస్టెంట్లు,గ్రామస్తులందరు, జాబ్ కార్డు హోల్డర్లు అందరూ సకాలంలోహాజరై విజయవంతం చేయాలనిఆయన సూచించారు.

ఎంపీడీఓ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. 2026వ సంవత్సరాన్ని కేక్ కట్ చేసి క్యాండిల్ వెలిగించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండేటి ఇందిర చందు దంపతులు, ఎంపీడీవో డి సుహాసిని, డిప్యూటీ ఎంపీడీవోలుపి. త్రినాథ్, ఎన్ శ్రీలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ఈడే వీర హనుమాన్ గౌడ్, సచివాలయ కార్యదర్శులు, కూచిపూడి రోటరీ క్లబ్ ఉపాధ్యక్షుడు, సర్పంచ్ భర్త కొండవీటి అమర బాలే శ్వరరావు, పెడసనగల్లుసర్పంచ్ కైతేపల్లి అన్నామణితదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యేను కలిసిన నేతలు

విశాలాంధ్ర, కూచిపూడి : నూతన సంవత్సర వేడుకలలో భాగంగా గురువారం ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాను కార్యాలయంలో కూచిపూడికి చెందిన రాజకీయప్రతినిధులు కలసి శుభాకాంక్షలు తెలియపరచి సన్మానం చేశారు. కూచిపూడి గ్రామ సర్పంచ్ భర్త కొండవీటి అమరబాలేశ్వరరావు, మండల తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి వీరంకి తులసీదాస్, పెడసనగల్లు సర్పంచ్ కైతేపల్లి అన్నామణి, వ్యాపారవేత్త కటకం పూర్ణచంద్ర రావు తదితరులు ఆయనను కలిసిన వారిలో ఉన్నారు. అంతకుముందుగా కూచిపూడి ఎస్సై పి శిరీష సిబ్బందితో కలిసి ఎమ్మెల్యేలకు మొక్కనిచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఉత్తమ కార్యకర్తగా వేముల బుజ్జి

విశాలాంధ్ర, మచిలీపట్నం : మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఉత్తమ కార్యకర్తగా వేముల శ్రీనివాసరావు(బుజ్జి) రాష్ట్ర మంత్రి అయిన నారా లోకేష్ ఎన్నిక చేయగా ఉత్తమ కార్యకర్తగా వేముల బుజ్జి ఎంపికైన సందర్భంగా రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు ల చేతుల మీదగా జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణకు, నిబద్ధతకు నిదర్శనం టీడీపీ కార్యకర్త లని,పార్టీ కోసం శ్రమించిన ప్రతి కార్యకర్తను గౌరవించు కావడం జరుగుతుందని వారికి పార్టీ తరఫున ఎప్పుడూ అండగా నిలుస్తామని వారు అన్నారు.

సత్యనారాయణకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-మచిలీపట్నం : మచిలీపట్నం మండలం కానూరు గ్రామంలో కృష్ణా జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ కి ఆయన నివాసం లో నియోజకవర్గ నలుమూలల నుండి వచ్చిన టీడీపీ, నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ సిబ్బంది గురువారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 సంవత్సరం అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలని, ప్రతి ఒక్కరు ఆరోగ్యంతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం నూతన సంవత్సరం కేకును కట్ చేశారు.

'పది'లో జిల్లాను టాప్‌లో ఉంచాలి

విశాలాంధ్ర, మచిలీపట్నం : నూతన సంవత్సరం సందర్భంగా కృష్ణాజిల్లా డీఈవో యు వి సుబ్బారావును ఎస్టియు కృష్ణా జిల్లా శాఖ నాయకులు కలిసి ఎస్టియు రాష్ట్ర సంఘం ప్రత్యేకంగా పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన ప్రత్యేక స్టడీ మెటీరియల్ ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ఎస్ టి యు తొలి ప్రయత్నం గా స్టడీ మెటీరియల్ విడుదల చేసిందని, అది పది ఫలితాలలో విద్యార్థులు ఘనవిజయం సాధించడంలో మార్గదర్శక ఉపయోగపడిందని, ఆసూర్తితో ఈ సంవత్సరం కూడా స్టడీ మెటీరియల్ ను రూపొందించడం జరిగిందని జిల్లాలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.టి.యు. జిల్లా అధ్యక్షులు పి ఇమ్మానియేల్, ప్రధాన కార్యదర్శులు వి కృష్ణమూర్తి, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి డి. చంద్రశేఖర్, సీనియర్ నాయకులు ఎం.వి.ఎస్. ఎన్.ప్రసాద్, జిల్లా ఆర్థిక కార్యదర్శి కొణతం మాధవరావు, మచిలీపట్నం అర్బన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ కిరణ్ బాబు, ఎం. వీర బాబు, సతీష్ బాబు, గంగ రాజు, పలు మండలాల నుండి ఎస్టియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కి శుభాకాంక్షలు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. గోపి ని జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ. కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పూలమొక్కను అందచేశారు. విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్ నందలి కలెక్టర్ చాంబర్ నందు గురువారం జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ ని పలువురు ఉద్యోగులు, సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులకు చిన్న బల్లలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

శ్రీ కృష్ణాశ్రమంలోవెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ

విశాలాంధ్ర, కూచిపూడి : ధనుర్మాస వేడుకలలో భాగంగా 17వ రోజైన పుష్య శుక్ల త్రయోదశి గురువారం క ృష్ణా? జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రమైనమొవ్వ మండలంలోని పెదముత్తేవి శ్రీక ృష్ణా?శ్రమంలో అశేష భక్తుల నడుమ నిర్వహించిన విశేష పూజా కార్యక్రమాలతో ఆధ్యాత్మిక శోభ వెల్లి విరిసింది. శ్రీ అభయాంజనేయ స్వామి సన్నిధిలో సుందరకాండ పారాయణ, 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ, శ్రీ అభయాంజనేయ స్వామికి 75 భారీ వడమాలలుసమర్పణ, గజపూలమాలలు,పూలమాలల సమర్పణ, కార్యక్రమాలు ముముక్షుజన మహాపీఠాధిపతిశ్రీముత్తేవి గౌర క ృష్ణా? గురుదేవుల పర్యవేక్షణలో కొనసాగాయి. ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక పరిసర ప్రాంతాల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు మహిళలు తరలి రావటంతో ఆశ్రమం, పురవీధులు కళకళలాడాయి.

న్యూ ఇయర్ సంబరాలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ మండలంలోని అన్ని గ్రామాల పరిధిలో వాడ,వాడల క్రైస్తవ భక్తులు క్రీస్తు దేవాలయాలలో 2025 డిసెంబర్ 31వ తేదీ రాత్రి 10 గంటల నుండి 2026 జనవరి 1వతేది తెల్లవారుజాము వరకు ప్రత్యేక పాటలు ప్రార్థనలతో 2026 సంవత్సరానికి స్వాగతం పలికారు. నియోజకవర్గ కేంద్రమైన పామర్రు టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించినట్లు టిడిపి మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో సంబంధిత అధికారులు న్యూ ఇయర్ కేకులు కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు ఒకరికొకరు తెలుపుకున్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి : కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జనవరి 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, ఇందుకోసం రవాణా శాఖ అధికారులు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి రహదారి ప్రమాదాలను నివారించాలన్నారు. వాహనాలు నడపడంతో శిక్షణతో భద్రత లభిస్తుందని, అలాగే సాంకేతికత ద్వారా పరివర్తన చెందాలన్నారు. ఇందులో ముఖ్యంగా వాహనాల డీలర్లను, లారీ యజమానుల సంఘాలను, డ్రైవర్ శిక్షణ కేంద్రాలను భాగస్వాములు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి శ్రీనివాసరావు, డిపిటిఓ వెంకటేశ్వర్లు, ఎంవిఐలు సిద్దిక్, నాని, నారాయణస్వామి, సంగీతరావు, ఏఎంవిఐ సోనీ ప్రియ తదితర రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రముఖ న్యాయవాది ప్రవీణ్ జన్మదినం

విశాలాంధ్ర-పెదపారుపూడి : ప్రముఖ న్యాయవాది, సంఘ సేవకుడు ఆవుల ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా అభిమానుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించినట్లు దళిత గిరిజన హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాయవరపు వెంకటేశ్వరరావు (ఆర్ వి)ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పామర్రు మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ కూసం పెద వెంకటరెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు చీలి వెంకటేశ్వరరావు, గురువింద పల్లి నాగ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ.

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండలం కూచిపూడి గ్రామంలో పంచాయతీ పారిశుధ్య కార్మికులకు, పేద వర్గాలకుబిజెపి అనుబంధమైన ఓబిసి క ృష్ణా?జిల్లాఅధ్యక్షుడు, ఆర్ఎంపీ వైద్యులు అశోక్ కుమార్ దుప్పట్లు పంపిణీ చేశారు. నూతన(ఆంగ్ల) సంవత్సర వేడుకలలో భాగంగా గురువారం ఆయన తన కార్యాలయం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ఈ ఏడాది సేవా కార్యక్రమాలను ప్రారంభించారు.

ఎమ్మెల్యే వెనిగండ్లకు సత్కారం

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక ఏలూరు రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోని ప్రజావేదికలో నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 కొత్త సం॥లో ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా తెలుగు యువత గజమాలతో వెనిగండ్లని సత్కరించారు. పలువురు పట్టణ ప్రముఖులు, పార్టీ నాయకులు పుష్పగుచ్ఛాలు, పూలమాలలతో వెనిగండ్లకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు,వాసే మురళి, మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ప్రభుత్వ ఫలాలు : నుగలాపు

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక ఆటోనగర్‌లోని శ్రీశ్రీనివాస ఆటో ఇంజనీరింగ్ వర్క్స్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన నూతన సంవత్సర వేడుకలను మున్సిపల్ మాజీ ఛైర్మన్ నుగలాపు వెంకటేశ్వరరావు, శ్రీనివాసా ఇండస్ట్రీ డైరెక్టర్ నుగలాపు సురేష్‌బాబులు ఘనంగా నిర్వహించారు. కార్మికుల సమక్షంలో 2026 నూతన సంవత్సర కేక్‌ను నుగాలాపు కట్‌చేసి శుభకాంక్షలు తెలిపి నుగాలాపు సత్కరించారు. నుగాలాపు మాట్లాడుతూ ఈ ఏడాది కూడ రైతులకు, కార్మకులకు కర్షకులకు శుభాం కలగలని అన్నారు. కార్యక్రమంలో నుగలాపు సేవా సమితి సభ్యులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అందరికి శుభం కలగాలి : రావి

విశాలాంధ్ర-గుడివాడ : నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలందరికి శుభం కలగాలని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు. గురువారం అయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ 2026 నూతన సంవత్సం ప్రతి కుటుంబంలో శాంతి సమాదనం, సంతోషం కల్గలన్నారు. టీడిపి కుటుంబ సభ్యులకు, వివిధ శాఖల అధికారులు, స్వఛంద సేవ సంస్థలకు అయన శుభాకాంక్షలు తెలిపారు.

పేదలకు దుస్తుల పంపిణీ : గుత్త

విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడ రూరల్ బొమ్ములూరు గ్రామంలోని రూపాంతర మినిస్ట్రీస్‌లో బొమ్ములూరు గ్రామానికి చెందిన వార కోటేశ్వరమ్మ జ్ఞాపకార్థం బొడ్డు రాణి, సునీతల సహకారంతో గురువారం సంఘంలోని మహిళలకు చీరల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సంఘం మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ దారం నాగరాణి, చర్చి పాస్టర్ ఆనంద్, సంఘస్తులు పాల్గొన్నారు.

ఐవీఎం సురేష్‌ను సత్కరించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర - చల్లపల్లి : ఇండియా విలేజ్ మినిస్టర్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న వేములపల్లి సురేష్ - రోజ దంపతులను సీపీఐ నాయకులు సత్కరించారు. నూతన సంవత్సరం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదనే ఉద్దేశంతో అనేక మంది ప్రతిభా వంతులైన విద్యార్థులకు తమ సంస్థ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్న సురేష్ - రోజ దంపతులు ఎంతోమందికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి గుత్తికొండ రామరావు, ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, కొల్లూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

'విశాలాంధ్ర' క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : నూతన సంవత్సరం 2026 ను పురస్కరించుకుని విశాలాంధ్ర దినపత్రిక కార్యాలయం వారు ముద్రించిన విశాలాంధ్ర క్యాలెండర్ ను గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ మరియు గనులశాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఏపిఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావు, జగన్నాథరావు చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం విశాలాంధ్ర దినపత్రిక కార్యాలయం యాజమాన్యానికి, సిబ్బందికి, పాత్రికేయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర కృష్ణాజిల్లా ప్రతినిధి వీరపనేని నాగేశ్వర రావు, విశాలాంధ్ర మచిలీపట్నం పాత్రికేయులు కెఎస్‌జెవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర, కూచిపూడి. : మొవ్వ మండలం కూచిపూడి లోని సేవా సంస్థ ఆధ్వర్యంలో కూచిపూడి నాట్య శిల్పారామం లో గురువారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. నాట్య శిల్పారామం వ్యవస్థాపకులు నాట్య లెజెండ్, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, కళా రత్న డాక్టర్ వేదాంతంరాధేశ్యాం కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలలో స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పిట్టుశ్రీనివాసరావు, కన్వీనర్ తాళ్లూరి మోహన్ కుమార్, జాయింట్ సెక్రెటరీ కాటూరి శ్రీకర్, కార్యవర్గ సభ్యులు సోమయాజుల మురళీకృష్ణ శర్మ, పసుమర్తి నరసింహనిఫణీంద్ర, మీర్జాహసన్. ఆలీ తదితరులు పాల్గొని న్యూ ఇయర్ కేకునుకట్ చేసి సందేశాలు ఏడాది నిర్వహించే సేవా కార్యక్రమాలను వెల్లడించారు.

కోడి పందేలకు బరులు సిద్ధం

- రాజకీయ నాయకుల కనుసన్నల్లో జూదబరులు
- ఏరులైపారనున్న కోడి, జూద, మద్యం
- గుండాటల ఏర్పాటుకు సిద్ధమౌతున్న నేతలు
- తూతు మంత్రంగా పోలీస్, ఎక్సైజ్ శాఖలు
- చేతులు మారనున్న లక్షలాది రూపాయిలు

విశాలాంధ్ర-గుడివాడ : కోర్టు తీర్పు అయినా బేఖాతరు... పోలీసు బాసుల హుకుంలకు విలువ లేదు. ప్రతి ఏడాది లాగానే ఈ ఏడాది కూడా కోడి పందాలు, జూదాలను నివారిస్తామంటూ పోలీసు బాసులు ప్రకటనలకే పరిమిత అవుతు వస్తున్నాయి. పండుగ వేళ దగ్గరైయి సమయానికి అధికారులు ఎక్కడా కానరా కుండా ఉండే పరిస్థితులు కనబడుతున్నాయి. సాంప్రదాయం ముసుగులో కోడి నెత్తురు ఏరులై పారటానికి, రగం సిద్ధమైంది. విద్యుత్ కాంతులతో బరి ప్రాంతం పగలును తలపించే విధంగా తయారు చేయడానికి పనివారిని సిద్ధం చేసుకుంటున్నారు. చీప్ లిక్కర్ నుండి ఖరీదైన మద్యం వరకు అన్ని అందుబాటులో ఉంచేందుకు తీసుకోస్తున్నట్లు ప్రచారాలు నిర్వహిస్తు, మూడు బాటిళ్ళు, ఆరు కోడి లెగ్‌ల వలే శిబిరాలను నిర్వహించి రాజకీయ నాయకులు తమ హవాను చాటుకునే ప్రయత్నంలో తల మునకలవుతున్నారు. సంక్రాంతి సీజన్ ప్రారంభమవ్వగానే పోలీసులు హుటాహుటీన పందెంరాయుళ్ళను, కోడి కత్తుల కట్టేవారిని, జూదగాళ్ళను తహశీల్దార్ ఎదుట బైండోవర్‌లు చేసి హడావుడి చేశారు. కానీ అసలు పందాలు ప్రారంభించే నాటికి పోలీసు, ఎక్సైజ్ శాఖలు పండుగ శేలవులతో ఫోనులను స్విచ్ ఆఫ్ చేస్తుకునేల సిద్ధమైనట్లు సమాచరం. ఈసారి అధికార పార్టీ సంక్రాంతి సంబరాల పేరిటా కోడి,జూద శిబిరాలు నిర్వహించడం కోసం అన్ని ఏర్పాటు సిద్ధం చేసుకున్నారు.

ఎవరు ఎన్ని చెప్పినా...అధికార దర్పం ముందు అంతా దిగదుడుపే. రాజు తలచుకుంటే దెబ్బలకు కరువా..అన్న చందంగా అధికార తెలుగుదేశం పార్టీ నాయకులు బరి తెగించారు. గుడివాడలో 2చోట్ల బరిలను సిద్ధం చేసుకునేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. తమ బరిలో విందు, మందుతో పాటు సకల సౌకర్యాలు ఏర్పాటు చేసామంటూ ముందుగానే పందెంరాయళ్ళకు సమాచారాన్ని చేరవేస్తున్నారు. దీనికి సాంకేతికతను బాగా ఉపయోగించుకున్నారు. బరి ప్రాంతాన్ని తెలిపేందుకు వారం ముందు పెద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకునేందుకు ఏర్పాట్లు సిద్ధమౌతున్నట్లు వినికిడి.

గుడ్లవల్లేరులో మార్కెట్ యార్డు పక్కన, నందివాడ, పామర్రు, పెద్దపారుపూడి మండలంలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో భారీ బరిని ఏర్పాటు చేసినట్లు సమాచారం. పండుగ పేరుతో మూగజీవుల ప్రాణాలను పణంగా పెట్టి వాటిని హింసించవద్దం టూ ప్రతి ఏడాది జంతు సంక్షేమ సంఘం, జంతు ప్రేమికులు పెద్ద ఎత్తున ప్రచారం చేయటమే కాకుండా నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ వాటిని అటు జూదగాళ్ళు గాని, ఇటు అధికారులు కానీ పట్టించుకునే దాఖలాలు కానరాలేదు. గ్రామంలో చిన్న చిన్న బర్రులను ఏర్పాటు చేసి పందాలను నిర్వహిస్తున్నట్లు, పామర్రు మండలం కొమరువోలు గ్రామములో భారీ బర్రిను ఏర్పాటు చేసి సకల వసతులు కల్పించేందుకు రంగం సిద్ధం అవుతున్నట్లు, సంక్రాతి మూడు రోజుల పాటు పందెం రాయుళ్ళు, జూదగాళ్ళకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని చర్యలు చేస్తునట్లు ప్రచారం జోరగా వినపడుతుంది. రూ.కోట్లల్లో పందాలు చేతులు మారుతున్నయంటే, జూదాలు ఏ మేరకు నిర్వహిస్తారో అర్థం చేసుకోవచ్చు. గుడివాడ రూరల్ పోలీసు పరిధిలోనే ఎక్కువగా పందాలు ఎప్పుడు భారీస్థాయిలో నిర్వహిస్తున్నారు. ఇసారైన పోలీసులు తమకేమీ పట్టనట్లు ముడుపుల మత్తులో జోగి ఆ వైపు కూడా కన్నెత్తి చూడకండ ఉంటారా, లేక శిబిరాలపై దేగా కన్న వేస్తారో వేచి చూడల్సిందే.

కమ్యూనిజంతోనే ప్రజాస్వామ్యం

నూతన సంవత్సర వేడుకల్లో దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ: బిజేపి పాలకులు మతతత్వ విధానాలతో ప్రజాస్వామ్యం మంటగలిపారని, ప్రజాస్వామ్య పరిరక్షణ కమ్యూనిజంతోనే సాధ్యమని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ స్పష్టం చేశారు. పార్టీ కృష్ణలంక శాఖ చలసాని భవనంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి దోనేపూడి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై కేకు కటింగ్ చేసి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పార్టీ ఆవిరావేం చారిత్రాత్మక ఘట్టమని దేశం కోసం ఎంతో మంది త్యాగధనుల సూర్తితో యువత నడుం బిగించాలని పిలుపు ఇచ్చారు. ఇదే సూర్తితో వందేళ్ల వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఇసుమంతైనా త్యాగాలు చేయని ఆర్ ఎస్ ఎస్ మత జాఢ్యం భుజానికి వేసుకుని దేశం కోసం ఏదో చేసినట్లు వందేళ్ల ఉత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ జాడ్యాన్ని కూకటివేళ్లతో పెకలించే సత్తా ఒక్క కమ్యూనిజం, లెనినిజానికి మాత్రమే ఉందని పునరుద్ఘాటించారు. దేశంలో పెట్రేగిపోతున్న అసమానతలు పై పోరాడేందుకు మరో స్వాతంత్ర్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పోరాట సూర్తిని పుణికి పుచ్చుకుని యువత నూతనోత్తేజంతో కదిలి రావాలని కోరారు. ఈ నెల 18వ తేదీన ఖమ్మంలో జరిగే సీపీఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలకు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి మందలపు శ్రీనివాస్, డివిజన్ సహాయ కార్యదర్శులు ఇటికాల శివ , పులి లక్ష్మీనారాయణ , పీవీ రమణ కుమార్, మానం ఏడుకొండలు , ఉప్పు సుబ్రహ్మణ్యం, వజ్జు నాగేశ్వరరావు. కోశాధికారి పీ.ఎం. శర్మ, స్థానిక ముఠా కార్మికులు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సమాచార శాఖ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-విజయవాడ: నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ లక్ష్మీ శ కు జిల్లా సమాచార శాఖ అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు గురువారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశను జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారులు కేవీ రమణ, కె.రవి, వీవీ ప్రసాద్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, మొక్కను అందజేశారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

'విశాలాంధ్ర' క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-తిరువూరు: సీపీఐ భారత కమ్యూనిస్టు పార్టీకి చిరస్థాయిగా నిలిచిన సుంకర వీరభద్రరావు భవనంలో గురువారం విశాలాంధ్ర దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎస్.కె.నాగుల్ మీరా, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, సీపీఐ పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ,విశాలాంధ్ర దినపత్రిక గత ఎన్నో దశాబ్దాలుగా ప్రజల పక్షాన నిలబడి నిర్భయంగా, నిజాయితీగా వార్తలను ప్రచురిస్తూ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తోందని ప్రశంసించారు. కార్మికులు, రైతులు, పేదలు, దళితులు, అణగారిన వర్గాల గొంతుకగా విశాలాంధ్ర నిలిచిందని పేర్కొన్నారు. అధికారాల ఒత్తిడికి లొంగకుండా, ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువచ్చే పత్రికగా విశాలాంధ్రకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎస్.కె. నాగుల్ మీరా మాట్లాడుతూ, కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రతో ముడిపడిన విశాలాంధ్ర దినపత్రిక ప్రజల చైతన్యానికి దిక్సూచిగా మారిందన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, శ్రామిక వర్గ హక్కుల పరిరక్షణలో విశాలాంధ్ర పోషిస్తున్న పాత్ర అమూల్యమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, గ్రామీణ సమస్యలు, రైతు-కార్మికుల పోరాటాలను నిర్లక్ష్యం చేయకుండా నిరంతరం పత్రికలో స్థానం కల్పిస్తున్న విశాలాంధ్ర సంపాదక వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. యువజన నాయకుడు షేక్ సుభాని మాట్లాడుతూ, నేటి వాణిజ్య మీడియా ధోరణులకు భిన్నంగా ప్రజల పక్షాన నిలిచిన పత్రికగా విశాలాంధ్ర యువతకు దిశానిర్దేశం చేస్తోందన్నారు.పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ మాట్లాడుతూ, విశాలాంధ్ర కేవలం వార్తా పత్రిక మాత్రమే కాకుండా ఒక ఉద్యమ స్వరం అని, ప్రజల పోరాటాలకు అక్షర రూపం ఇస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు విశాలాంధ్ర దినపత్రిక మరింత విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లి ప్రజా చైతన్యాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు.

'విశాలాంధ్ర' సేవలు అభినందనీయం : ఆర్డీఓ

పట్టణంలోని ప్రముఖులకు విశాలాంధ్ర క్యాలెండర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో కే. మాధురి విశాలాంధ్ర క్యాలెండర్‌ను స్వీకరించి ఆవిష్కరించారు. ప్రజలకు నిజమైన సమాచారం, ప్రజాహిత వార్తలను నిరంతరం అందిస్తున్న విశాలాంధ్ర దినపత్రిక సేవలు అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. ఇటువంటి క్యాలెండర్లు పత్రికతో ప్రజలకు మరింత సాన్నిహిత్యం పెంచుతాయని అన్నారు. ఈ కార్యక్రమం విశాలాంధ్ర దినపత్రిక ప్రజల మధ్య కలిగిన నమ్మకానికి మరో నిదర్శనంగా నిలిచిందని, భవిష్యత్తులో కూడా ప్రజాస్వామ్య పరిరక్షణకు పత్రిక తన వంతు బాధ్యతను కొనసాగిస్తుందని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణను విజయవంతం చేశారు.

సూపర్ స్వచ్‌లీగ్ సిటీగా నిలబెట్టుకోవటం మనందరి బాధ్యత

కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ నగరం 2025వ సంవత్సరంలో దేశంలోనే ప్రతిష్ఠాత్మక స్వచ్ఛ్ సర్వేక్షణ్ అవార్డ్సులో భాగంగా సూపర్ స్వచ్ అవార్డును అందుకోవటం ఎంతో గొప్ప విషయమని, ఈ సంవత్సరం కూడా విజయవాడను సూపర్ స్వచ్ లీగ్ సిటీలలో ఒకటిగా నిలబెట్టుకోవటం మనందరి బాధ్యతని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రజలందరూ కాలుష్యాన్ని తగ్గించే దిశగా హరితాంధ్రప్రదేశ్ వైపు అడుగులు వేయాలని అన్నారు. రెడ్యూస్, రీ-యూస్, రీసైకిల్ పద్ధతులు పాటించాలని, ఇంటి వద్దనే తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని, పర్యావరణహితమైన వస్తువులను వాడి సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నియంత్రించాలని అన్నారు. 2026లో కూడా విజయవాడను స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో ఉన్నతమైన స్థానంలో నిలబెట్టుకునేందుకు నగర ప్రజలు నగరపాలక సంస్థకు సహకరించాలని పిలుపునిచ్చారు.

ఆహార భద్రతకు అదనపు భరోసా

ప్రతినెలా రూ.20కే కిలో గోధుమ పిండి : ఎస్.డిల్లీరావు

విశాలాంధ్ర -విజయవాడ: రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో రేషన్‌కార్డు దారులకు ప్రభుత్వం రూ.20కే కిలో చెక్కి గోధుమపిండి అందిస్తోందని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ వీసీ, ఎండీ ఎస్.డిల్లీరావు తెలిపారు. విజయవాడ అర్బన్ పరిధిలోని పటమట, ఏపీఐఐసీ కాలనీలోని చౌక ధరల దుకాణంలో కార్డుదారులకు గురువారం చెక్కి గోధుమపిండి పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ వీసీ, ఎండీ ఎస్.డిల్లీరావు.. పౌర సరఫరాల డైరెక్టర్ ఆర్.గోవిందరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి, , ఉపముఖ్యమంత్రి, మంత్రి ప్రత్యేక సమావేశంలో చేసిన సూచనలు దిశానిర్దేశానికి అనుగుణంగా కొత్త సంవత్సరం ప్రారంభం రోజున సంక్రాంతికి ముందు ఓ మంచి కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. మంచి రాయితీతోనే నాణ్యమైన, పోషకాలతో కూడిన గోధుమ పిండిని అందించడం జరుగుతోందన్నారు. ప్రతినెలా కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన 1,850 మెట్రిక్ టన్నుల గోధుమలను తీసుకొని ప్రస్తుతం గోధుమపిండి సరఫరాకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రోలర్ మిల్లింగ్‌తో పోల్చితే స్టోన్ గ్రైండింగ్ వల్ల ఫైబర్ వంటివి తగ్గిపోకుండా ఉంటాయని. ఈ నేపథ్యంలో మిల్లింగ్ సమయంలో పోషకాలు ఎక్కువగా నష్టపోకుండా ఉండేలా చర్యలు తీసుకొని చిక్కి గోధుమపిండిని అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి ప్రభుత్వం నాణ్యమైన పోషక సహిత గోధుమపిండిని అందించడం జరుగుతోందన్నారు. మిల్లింగ్, ప్యాకింగ్, రవాణా ఇలా ప్రతి దశలోనూ జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, ఏఎస్‌వో శ్రీనివాసులు నాయుడు, జిల్లా డీలర్ల అసోసియేషన్ కార్యదర్శి, వర్కింగ్ ప్రెసిడెంట్ శివప్రసాద్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మీ భద్రతతో పాటు పక్కవారి భద్రతా ముఖ్యమే : ఆర్టీఓ

విశాలాంధ్ర- విజయవాడ : వ్యక్తిగత భద్రతతో పాటు, పక్కవారి భద్రతను కూడా వాహనదారులు దృష్టిలో పెట్టుకోవాలని విజయవాడ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కేఎల్‌బాబు కోరారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని తమ ఆనందాన్ని పది మందితో పంచుకోవడం తప్పులేదన్నారు. కాని ఆ ఆనందం విషాదంగా మారకూడదంటే తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. పరిమితికి మించిన వేగం ఎంతో ప్రమాదకరమన్నారు. అలాగే మద్యపానం చేసి వాహనం నడపడం, బైకులపై స్టంట్లు చేయడం అత్యంత ప్రమాదకరమన్నారు. బైక్ నడిపేటప్పుడు ప్రమాదం జరిగితే అది వారికి, వారి కుటుంబానికి నష్టం కల్గించడంతోపాటు, మీ వెంట వచ్చే స్నేహితులకు, వారి కుటుంబసభ్యులకు కూడా ఇబ్బంది కల్గిస్తుందన్న విషయాన్ని యువత గ్రహించాలన్నారు. మద్యం తాగినప్పుడు ప్రత్యేక వాహనాల్లో ఇంటికి వెళ్లే ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నూతన సంవత్సరం అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని బాబు ఆకాంక్షించారు.

బాలోత్సవ్ పోటీల్లో క్రాంతి హైస్కూల్ విద్యార్థులు ఘన విజయం

విశాలాంధ్ర -విజయవాడ: ఇటీవల ఎనికెపాడులోని విజయ ఇంజనీరింగ్ కాలేజీలో విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్స్ అండ్ ట్యుటోరియల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలోత్సవ్ పోటీలలో క్రాంతి హై స్కూల్ విద్యార్థులు అత్యధిక బహుమతులు గెలుచుకొని ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను సాధించారు. ఈ మేరకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, అసోసియేషన్ పెద్దల చేతుల మీదుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా క్రాంతి హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన అభినందన సభలో ముఖ్య అతిథులుగా కొండపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ చెన్నిబోయిన చిట్టి బాబు, వైస్ చైర్ పర్సన్ చుట్టుకుదురు శ్రీను పాల్గొని విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వెనిగళ్ళ మురళీమోహన్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

37వ రహదారి భద్రతా మాసోత్సవాల ప్రారంభం

1 నుంచి 31వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు : కలెక్టర్ లక్ష్మీశా

విశాలాంధ్ర -విజయవాడ: జిల్లాను రహదారి ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టి భాగస్వామ్యం అవసరమని.. ఈ నెల 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు 37వ రహదారి భద్రతా మాసోత్సవాలు జరగనున్నాయని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. 37వ రహదారి భద్రతా మాసోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ గురువారం కలెక్టరేట్‌లో రవాణా శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణతో భద్రత, సాంకేతికత ద్వారా పరివర్తన ఇతివృత్తంతో రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ మాసోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. సమన్వయ శాఖల అధికారుల భాగస్వామ్యంతో ఈ మాసోత్సవాల సందర్భంగా వివిధ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వివిధ రకాల పోటీలు, ర్యాలీలు, సమావేశాలు వంటివి నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

అగ్నిప్రమాద బాధితులకు నిత్యావసరాలు

విశాలాంధ్ర, ఏ కొండూరు : ఎన్టీఆర్ జిల్లా, ఏ కొండూరు ఎన్టీఆర్ జిల్లా ఏ కొండూరు మండలంలోని పోలిశెట్టిపాడు గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వాసం నాగేశ్వరరావుకు చెందిన తాటాకు ఆకుల ఇల్లు విద్యుత్ షాక్ వల్ల ఒక్కసారిగా మంటలు అంటుకుని పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో ఇంటి మొత్తం కాలిపోవడంతో సుమారు రూ.2 లక్షల విలువైన ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న వెంటనే మండల తహసీల్దార్ కే. లక్ష్మీ ఆదేశాల మేరకు గ్రామ వీఆర్ఓ నాగుల్ మీరా స్పందించి బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా బియ్యం, కందిపప్పు, పంచదార వంటి అవసరమైన నిత్యావసరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాదిగ ఫైనాన్స్ వెలేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియా, సర్పంచ్ బోల్లెపోగు చిట్టిబాబు, ఎలీషా, బి. విజయ్ తదితరులు పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

గడ్డి కృష్ణారెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర, ఏ కొండూరు : రామచంద్రాపురం గ్రామానికి చెందిన మాజీ మండల టిడిపి అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి బుధవారం విజయవాడలోని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షురాలు గద్దె అనురాధ దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకుల దంపతులకు పూల బొకేను అందజేస్తూ, రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతంపై చర్చించారు. గడ్డి కృషా?రెడ్డి మాట్లాడుతూ తెదేపా పార్టీని గ్రామీణ స్థాయిలో కార్యకర్తలకు భరోసా కల్పించడం, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ మౌలిక వసతుల కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు అందుతున్న ప్రభుత్వ ప్రయోజనాలు, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరి చేరేలా పార్టీ శ్రేణులు కట్టుదిట్టంగా పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన నాయకులు బి. గోపిరాజు, మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వనపర్ల దేవిడ్ రాజు, టిడిపి సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నాయకులు పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, కొత్త సంవత్సరంలో పార్టీ మరింత బలపడాలని ఆకాంక్షించారు.

టీడీపీ నాయకుల శుభాకాంక్షలు

విశాలాంధ్ర, ఏ కొండూరు : ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండలానికి చెందిన టిడిపి నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు భారోతు పీక్లా నాయక్, మాజీ ఎఎంసీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, కృషా?రావుపాలెం మాజీ సర్పంచ్ పిన్నమనేని శ్రీనివాసరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోగులుమూడి రాంప్రసాద్ రెడ్డి తదితరులు బృందంగా విజయవాడ తూర్పు నియోజకవర్గానికి చేరుకుని ఎన్టీఆర్ జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధను మర్యాదపూర్వకంగా కలిసి 2026 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పూల బొకేను అందజేసి, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ జిల్లాలో టిడిపి పార్టీని గ్రామీణ స్థాయిలో మరింత బలపర్చే దిశగా చర్యలు కొనసాగించాలని పేర్కొన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలలోకి చేర్చే బాధ్యత శ్రేణులపై ఉందని అభిప్రాయపడ్డారు. టిడిపి పార్టీకి కార్యకర్తలు కొండంత బలం, వారు చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు దాడి రామారావు, కంభంపాడు గ్రామ టిడిపి అధ్యక్షుడు కొప్పుల సౌరి, చిట్టిపోతుల మురళీకృష?తో పాటు వివిధ గ్రామాల నుండి నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

రహదారి భద్రతా మాసోత్సవాలను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-కంచికచర్ల : ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం కీసర టోల్ గేట్ వద్ద రహదారి ఎన్ హెచ్ 65 నేషనల్ హైవే సిబ్బంది ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం కీసరజాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను జయప్రదం చేయాలని నేషనల్ హైవే65 ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం నేషనల్ హైవే పై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే వారు విధిగా రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల ఏటా చాలా మంది వాహనదారులు రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రజల్లో అవగాహన పెంచేందుకు నేషనల్ హైవే65 ఈ నెల 1నుంచి జనవరి 31 వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తోందని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్‌ను చాలా మంది పాటించడంలేదన్నారు. ద్విచక్రవాహనం నడిపేటపుడు హెల్మెట్, కారు నడిపేటపుడు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరరావు .సీ ఎం ఓ రాజారావు. మేనేజర్ జయప్రకాష్ సేఫ్టీ ఆఫీసర్ శ్రీనివాసరావు ఎన్ హెచ్ 65 నేషనల్ హైవే సిబ్బంది పాల్గొన్నారు.

నిరుద్యోగులకు నమ్మక ద్రోహం

నూతన సంవత్సర వేడుకల్లో లంకా గోవిందరాజులు

విశాలాంధ్ర -విజయవాడ: నూతన సంవత్సరం వేళ నిరుద్యోగుల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లిందని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లంకా గోవిందరాజులు తీవ్రంగా మండి పడ్డారు. ఏఐవైఎఫ్ 1వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో లెనిన్ నగర్ లోని చంద్ర రాజేశ్వరరావు కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. క ఏఐవైఎఫ్ నగర సహాయ కార్యదర్శి ఐ ఆంజనేయులు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లంకా గోవిందరాజులు కేక్ కటింగ్ చేసి యువతకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నిఅనంతరం ఆయన మాట్లాడుతూ నిఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం, నేడు ఆ ఊసే ఎత్తకపోవడం నిరుద్యోగ యువతకు చేసిన పచ్చి నమ్మకద్రోహం చేసిందని ధ్వజమెత్తారు.లక్షల సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ, నోటిఫికేషన్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తోందని కోచింగ్ సెంటర్లలో మగ్గుతున్న లక్షలాది మంది అభ్యర్థుల వయోపరిమితి దాటిపోతున్నా ప్రభుత్వం మొద్దునిద్ర వీడటం లేదని విమర్శించారు. ఒకపక్క ఉద్యోగాలు ఇవ్వక, మరోపక్క హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతిని అమలు చేయక యువతను ఆర్థికంగా, మానసికంగా కుంగదీస్తోందని ఆరోపించారు. ఈ పరిణామాలు నిరుద్యోగులను ఆత్మహత్యల వైపు ప్రేరేపించేలా ఉన్నాయని తెలిపారు.ని తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న అన్ని శాఖల ఉద్యోగాలతో కూడిన 'మెగా జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలని లేనిపక్షంలో నిరుద్యోగులను ఏకం చేసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఁప్రభుత్వం ఇప్పటికైనా ప్రచార ఆర్భాటాలు పక్కన పెట్టి, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పనిచేయాలని లంకా గోవిందరాజులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ఈపీ దుర్గాప్రసాద్, నరేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కార్తీక్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతిరోజు నీటి పరీక్షలు : కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో ప్రతిరోజు నీటి పరీక్షలు నిర్వహించి ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందిస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు నీటి పరీక్షలు నిర్వహించటంతో పాటు పాత పైప్ లైన్లతో లీకేజీ సమస్యలు వచ్చే ప్రతి పైప్లైన్‌ను మార్చి కొత్త పైప్ లైన్లు వేసి ఎక్కడ లీకేజీ లేకుండా నీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తున్నారని అన్నారు. నగరంలలోని ప్రతి ఒక్కరికి శుద్ధమైన త్రాగునీరు సరఫరా అవుతున్నదీ లేనిదీ ప్రతి రోజు అధికారులు నిరంతర పర్యవేక్షణతో నిర్ధారించుకుంటున్నారని, ప్రత్యేకంగా కొండ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్య లేకుండా ప్రతిరోజు అసిస్టెంట్ ఇంజనీర్లు, ఎమినిటీలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలతో మాట్లాడి వారికున్న సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తూ ఎటువంటి తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

రైతులతో కలిసి న్యూ ఇయ్యర్ వేడుకలు

విశాలాంధ్ర వత్సవాయి:- నూతన సంవత్సరంలో రైతులు తమ వ్యవసాయ కార్యక్రమాలలో లాభసాటిగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నానని సాయి వైష్ణవి ఫర్టిలైజర్ షాప్ యజమాని బాలు వీరబ్రహ్మం అన్నారు గురువారం నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మండల పరిధిలోని ఇందుపల్లి గ్రామంలో సుమారు 150 మంది రైతులు రైతు మండల నాయకుల సమక్షంలో భారీ కేక్ కటింగ్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు ఆయన తెలిపారు ఈ సందర్భంగా బాలు వీరబ్రహ్మం రైతులు వ్యవసాయంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారని అన్నారు వైష?వి ఫర్టిలైజర్ షాప్ రైతు సభ్యత్వ కార్డును ఈ సందర్భంగా మండల నాయకుల చేత ఆయన విడుదల చేయించారు ఈ సభ్యత్వం కార్డు కలిగిన రైతులు ప్రమాదవశాత్తు ఏదైనా ఇబ్బంది జరిగితే వారి కుటుంబానికి తమ షాప్ తరఫున పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయబడుతుందని తెలిపారు ఈ సభ్యత్వం కార్డు రెండు సంవత్సరాల పాటు కాల పరిమితి కలిగి ఉంటుందని తెలిపారు అనంతరం వ్యవసాయంలో రైతులు లాభసాటిగా నడుచుకోవాలంటే వ్యవసాయ అధికారుల సూచనలను పాటించాలని సూచించారు రైతుల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలు చేసుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన రైతు సోదరులకు ప్రతి ఒక్కరికి స్వీట్ ప్యాకెట్ అందించడం జరిగినట్లు తెలిపారు నూతన సంవత్సరంలో రైతులు ఎటువంటి కష్టనష్టాలు లేకుండా ముందుకు సాగాలన్నదే తమ ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల వివిధ పార్టీల నాయకులు రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శుభాకాంక్షల వెల్లువతో సౌమ్య నివాసం కిటకిట

విశాలాంధ్ర నందిగామ:- కొత్త సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ముందుకు సాగాలని మనసారా కోరుకుంటున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు గురువారం నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయం నందు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని శాఖల అధికారులు తమ సిబ్బందితో కలిసి సౌమ్య నివాసానికి శుభాకాంక్షలు తెలిపేందుకు భారీగా తరలివచ్చారు అంతకు రెట్టింపుగా గ్రామ గ్రామాన వార్డు వార్డున ప్రతి ఒక్క నాయకుడు తమ నాయకురాలు ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య కు శుభాకాంక్షలు తెలిపేందుకు కార్యాలయానికి బారులు తీరారు దానికి తగ్గట్లుగా కార్యాలయ సిబ్బంది ముందుగానే ఏర్పాట్లు నిర్వహించడంతో శుభాకాంక్షలు ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను కలిసి తెలియజేయటం జరిగింది అనంతరం శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఆమె పేరుపేరునా తిరిగి శుభాకాంక్షలు తెలిపి వారికి స్వీట్ కు పంచారు ముందుగా కార్యాలయ ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలిపేవారు పూల బొకేలు, శాలువాలు వద్దు పుస్తకాలు పెన్నులే ముద్దు అని ప్రకటన ఇవ్వటంతో ఎక్కువమంది తమ నాయకురాల ఆదేశాలను తూచా తప్పకుండా పాటించారు అనంతరం అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు సాయంత్రం తమ ప్రియతమ నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ను కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గొల్లపూడిలో శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మాజీ మంత్రి దేవినేని ఉమా ఎమ్మెల్యే సౌమ్యను శాలువాతో సత్కరించారు అదేవిధంగా జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ తదితరులను ఆమె కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కూటమి, తెదేపా నాయకులు విరివిగా పాల్గొన్నారు.

నోటీసు

మహారాజశ్రీ తెనాలి 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No. 186 / 2024 in O.S. No. 307 / 2022

బిట్వీన్ :

పులి శివయ్య, తండ్రి. రోశయ్య, సోమసుందర పాలెం గ్రామం ...డి.హెచ్.ఆర్.

మరియు

ఈపూరి మోహన్ & ఇతరులు ...జె.డి.ఆర్స్ టు,

JD-1:ఈపూరి మోహన్, తండ్రి. లేటు రవీంద్ర @ అంటోని, 30సం॥లు, వ్యాపారము.

JD-2:ఈపూరి దినేష్@చింటు, తండ్రి. లేటు రవీంద్ర @ అంటోని, 28సం॥లు, వ్యాపారము, ఇద్దరి నివాసం: 12-13/1-303, మైలురాయి సెంటర్, ఆర్.సి.యం. చర్చి ప్రక్కన, గొల్లపూడి, విజయవాడ, యన్.టి.ఆర్.జిల్లా.

పై నెంబరు ఇ.పి.లో మీకు శ్రీ కోర్టుద్వారాను మరియు పోస్టు ద్వారాను నోటీసులు చేయించిననూ మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు **ది.21-01-2026**కి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు **ఉ.గం.10-30ని.**లకు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ అక్షేపణలు తెలుపుకొనవలెను.లేనియెడల సదరు ఈ.పి.మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:21-01-2026

బి. ప్రభాకర రావు, డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్
తెనాలి. సెల్ : 9642337777

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

రహదారి నిబంధనలు విధిగా పాటించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రహదారిపై ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను ప్రారంభించి, పోస్టర్లను, కరపత్రాలను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ, రహదారిపై జాగ్రత్తగా వాహనాన్ని నడపడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని, జరుగుతున్న ప్రమాదాలలో 90 శాతం నిబంధనలు పాటించకపోవడం వల్లే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు తమ కుటుంబాలను, పిల్లల భవిష్యత్తును ద ృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు జనవరి 1 నుంచి నుండి 31 వరకు జరుగుతాయని, నెలరోజుల పాటు రహదారి భద్రతా నియమాలు మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ వర్గాల ప్రజలకు, వాహన చోదకులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఉప రవాణా కమిషనర్ సీతారామీ రెడ్డి, ఆర్.టి.ఏ శ్రీహరి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

-మంత్రి పెమ్మసానికి శుభాకాంక్షలు తెలియజేసిన కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరుసిటీ: నూతన సంవత్సరం 2026 వేడుకలు ఘన ంగా జరిగాయి. కేంద్ర కమ్యూని కేషన్లు, గ్రామీణ అభివ ృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్‌కు గురువారం నూతన సంవత్సర శుభాకాం క్షలను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఇతర అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ కు కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.ఎస్.కె.ఖాజావలి, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసరావు, పలువురు అధికారులు, అనధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జేసీ అశుతోష్ శ్రీవాస్తవకు జేసీ క్యాంప్ కార్యాలయంలో అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

రేషన్ షాప్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని అమరావతి రోడ్డులో ఉన్న 44వ డివిజన్‌లోని రేషన్ దుకాణాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్‌సరుకుల నిల్వలు, పంపిణీ విధానం, కార్డు దారులకు అందుతున్న సేవలపై ఆమె సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎక్కడా అక్రమాలకు తావులేకుండా పూర్తి పారదర్శకతతో రేషన్ సరుకుల పంపిణీ జరగాలన్నదే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. కొత్త డీలర్ ఆధ్వర్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరుకులు పంపిణీ జరుగుతున్నాయని ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నెల నుంచి రేషన్ దుకాణాల్లో గోధుమ పిండి పంపిణీ ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.70 ఉన్న గోధుమ పిండి, చౌక దుకాణాలలో కేవలం కిలో రూ.20కే అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఇది కూటమి ప్రభుత్వ సంక్షేమానికి ఎంత ప్రాధాన్యత ఇస్తుందనడానికి నిదర్శనమని ఎమ్మెల్యే అన్నారు.

విజ్ఞాన్స్ యూనివర్సిటీలో న్యూయర్ వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీ, విజ్ఞాన్స్ లారా, విజ్ఞాన్స్ ఫార్మసీ, విజ్ఞాన్స్ జూనియర్ కాలేజీల విద్యార్థుల ఆధ్వర్యంలో గురువారం నూతన సంవత్సర వేడు కలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కోటి ఆశలు, కొత్త సంకల్పంతో నూతన సంవత్సరానికి హృదయపూర్వక స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించేందుకు సరికొత్త మార్గాలను అన్వేషించాలన్నారు. మార్పును స్వీకరించడమే అభివృద్ధికి మూలం అని పేర్కొన్నారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం కొంతమంది చర్యలు తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా అమలయ్యేలా ఉండాలన్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో దయ, కృతజ్ఞత, మానవత్వం, ఇతరులకు సహాయం చేసే మనస్తత్వం పెంపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు. నూతన టెక్నాలజీలపై అవగాహన పెంచుకున్న విద్యార్థులకే భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ వేడుకల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, లారా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.ఫణీంద్రకుమార్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జె.మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి మరింత పాటుపడాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ గుంటూరు చైర్‌పర్సన్ భీమినేని వందనా దేవి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ మెంబర్ మగతాల పద్మజాలను ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కంపా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు జమ్ముల వెంకటేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులు మల్లంపాటి సీతారామయ్య గురువారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ 2026వ సంవత్సరంలో ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం నూతన ఒరవడితో పనిచేసి గ్రంథాలయాల అభివృద్ధికి పాటుపడాలని, గ్రంథాలయాల అభివృద్ధికి తనసహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు. ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ వందనా దేవి ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ పోస్టరును ఆవిష్కరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.3386/2025/ఇ1 | ది: 30-12-2025

నిట్ నెం.52/జె.టి.ఓ/2025-26

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ - సాధారణ నిధుల క్రింద ఈ దిగువ ఉదహరించిన పనులకుగాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరు పిలువబడినది.

మొత్తము పనులు - 13	అంచనా వ్యయము రూ.137.11 లక్షలు
పని నెం. 01 నుండి 13 వరకు	
1. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన ప్రారంభ తేదీ	: ది.02-01-2026 ఉదయము గం.11.00ని.ల నుండి
పని నెం. 02, 07, & 08 లకు	
2. టెండర్లు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన చివరి తేదీ	: ది.05-01-2026 ఉదయము గం.11.00ని.ల వరకు
3. ప్రైస్ బిడ్ తెరుచు తేదీ	: ది.05-01-2025 మధ్యాహ్నము గం.02.00ని.లకు
పని నెం. 01, 03 నుండి 06 & 09 నుండి 13 లకు	
4. టెండర్లు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన చివరి తేదీ	: ది.17-01-2026 ఉదయము గం.11.00ని.ల వరకు
5. ప్రైస్ బిడ్ తెరుచు తేదీ	: ది.17-01-2026 మధ్యాహ్నము గం.02.00ని.లకు

మిగతా వివరములకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ http://www.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.

సం/- కమిషనరు, మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

సీపీఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలను విజయవంతం చేయండి

▪ సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ముగింపు ఉత్సవాలు ఈ నెల జనవరి 18న ఖమ్మం నగరంలో భారీ ఎత్తున జరగబోతున్నాయని, ఈ ఉత్సవాలకు గుంటూరు జిల్లా నుంచి సీపీఐ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని జిల్లా సీపీఐ కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. జిల్లా సీపీఐ కార్యదర్శి, ఏపీ మున్సిపల్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రికి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గుంటూరు నగర నాయకులుపుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాల్యాద్రి మాట్లాడుతూ సీపీఐ శతాబ్ద కాల పోరాట చరిత్రను ప్రజలకు మరింత చేరువ చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని ఆయన పేర్కొన్నారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గుంటూరు నగర అధ్యక్షుడు చిన్ని పోతుల వెంకట్రావు, నాయకులు కోటి వీరాంజనేయులు, మిరియాల కోటేశ్వరరావు, చిన్ని పోతుల విజయ్, బి.తిరుమల, కోటి, వెంకటేశ్వర్లు, కోటయ్య, లక్ష్మణ్, సాంబయ్య, దేవరాజు తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌ను కలిసిన పొన్నూరు మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర-పొన్నూరు : గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాను గురువారం పొన్నూరు మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషనర్ కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజాప్రయోజన కార్యక్రమాల అమలులో జిల్లా యంత్రాంగం అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అభివృద్ధి, పట్టణ పరిపాలనలో కొనసాగుతున్న పథకాలు, రానున్న రోజుల్లో చేపట్టవలసిన కార్యక్రమాలపై వీరి మధ్య స్వల్పంగా చర్చ జరిగింది.

జంగాల అజయ్ కుమార్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్‌ను గురువారం సీపీఐ కార్యాలయలోని ఆయన ఛాంబర్‌లో గుంటూరు జిల్లా సీపీఐ కార్యదర్శి కోట మాల్యాద్రి, నగర కార్యదర్శి ఆకిటి అరుణ్‌కుమార్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గుంటూరు నాయ కులు చిన్ని పోతుల వెంకట్రావు, కోటి వీరాంజనేయులు, మిరియాల కోటేశ్వర రావు, చిన్ని పోతుల విజయ్, తిరుమల, కోటి, వెంకటేశ్వర్లు, కోటయ్య, లక్ష్మణ, సాంబయ్య, దేవరాజు కలిసిన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

సీపీఐ నగర కార్యదర్శికి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సీపీఐ గుంటూరు నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్‌కు గురువారం సీపీఐ కార్యాలయలోని ఆయన ఛాంబర్‌లో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గుంటూరు నాయకులు చిన్ని పోతుల వెంకట్రావు, కోటి వీరాంజనేయులు, మిరియాల కోటేశ్వరరావు, చిన్ని పోతుల విజయ్, బి తిరుమల, కోటి, వెంకటేశ్వర్లు, కోటయ్య, లక్ష్మణ, సాంబయ్య, దేవరాజు తదితరులు కలిసిన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

విశాలాంధ్ర నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-తాడేపల్లి : తెలుగు జాతీయ దినపత్రిక విశాలాంధ్ర 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను తాడేపల్లి తహశీల్దార్ డి.సీతారామయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాలాంధ్ర యాజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రత్యేక కథనాలు రాస్తూ నిరంతరం ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్న విశాలాంధ్రకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తాడేపల్లి విశాలాంధ్ర విలేకరి తుడిమెల్ల రాంబాబు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గాంధీ పార్క్‌లో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్: ది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈదులుమూడి మధుబాబు ఆధ్వర్యంలో స్థానిక గాంధీ పార్క్‌లో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ సుందరరామిరెడ్డి, డిప్యూటీ కమిషనర్ వెంకట కృష్ణయ్య హాజరయ్యారు. ఎస్ఈ మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరూ కష్టపడి పనిచేసి మన గుంటూరు నగరానికి, అధికారులకు, కమిషనర్, మేయర్‌కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో యూనియన్ నగర కమిటీ ఉపాధ్యక్షుడు గుంటుపల్లి ప్రేమ్ చంద్, ప్రధాన కార్యదర్శి రాయపూడి కోటి బాబు, మహిళా అధ్యక్షురాలు రమాదేవి, మహిళా ప్రధాన కార్యదర్శి ప్రేమలత, అశోక్, చిన్నారావు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆరేళ్ల నిరీక్షణకు ముగింపు

- జేఎల్ఎంలుగా రెగ్యులరైజేషన్

విశాలాంధ్ర-మంగళగిరి : 2019 సంవత్సరంలో సచివాలయ ఉద్యోగులుగా నియమితులై గత ఆరు సంవత్సరాలుగా జేఎల్ఎం హోదాలో రెగ్యులర్ కాకుండా కొనసాగుతున్న ఉద్యోగులను 2024 సంవత్సరం నుంచి రెగ్యులర్ జేఎల్ఎంలుగా నియమిస్తూ మంగళగిరి ఈఈ జె.సం జీవ్ రావు కన్వర్షన్ ఆర్డర్లను జారీ చేశారు. ఈ మేరకు మంగళగిరి డివిజన్ కార్యాలయంలో ఉద్యోగులకు అధికారికంగా ఆదేశాలు అందజేయడం జరిగింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కన్వర్షన్ ఆర్డర్లు అందుకున్న జేఎల్ఎం ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు. తమపై ప్రభుత్వం, అధికారులు ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి శాఖకు, సమాజానికి మంచి పేరు తీసుకురావడానికి అంకిత భావంతో కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.

పేదలకు చీరలు పంపిణీ అభినందనీయం

- జిల్లా సీపీఐ కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నూతన సంవత్సరం 2026ను పురస్కరించుకొని గృహలక్ష్మి మహిళా మండలి అధ్యక్షురాలు మల్లేశ్వరి ఆధ్వర్యంలో నల్లపాడు గ్రామంలో పేద మహిళలకు గురువారం చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి, ఏపీ మున్సిపల్ యూనియన్ గుంటూరు నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ పేదల కోసం నిరంతరం సేవ చేస్తున్న మల్లేశ్వరిని ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే కాలంలో కూడా పేదలు, బలహీన వర్గాల సంక్షేమం కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పేదల సమస్యలపై భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్లప్పుడూ స్పందిస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల పక్షాన పోరాడుతుందని ఆయన తెలిపారు. ఈ నూతన సంవత్సరాన్ని సేవా కార్యక్రమాలతో ప్రారంభించడం అభినందనీయమని గ్రామ ప్రజలు ప్రశంసించారు. ప్రొఫెసర్ జాన్ వెస్లీ, తిరుమల, అబ్రహం, గృహలక్ష్మి మహిళా మండలి సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

ఎస్టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఎస్టీయూ గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలును గురువారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్టీయూ డైరీలు, క్యాలెండర్‌లు, స్టికర్‌లను ఎంపీ చేత ఆవిష్కరింపచేశారు ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై అలుపెరగక పోరాడుతూ వారి అభ్యున్నతి కోసం పాటుపడుతున్న ఎస్టీయూ కృషి అభినందనీయమని కొనియాడారు. ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు డి.పెదబాబు మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయాలని ఎస్టీయూ చేసిన ప్రాతినిధ్యం దృష్టిలో పెట్టుకొని ఎంపీ పార్లమెంట్‌లో చర్చించిన కారణంగా హెచ్‌ఆర్‌డీ మినిస్టర్ ఈ విషయాన్ని రాష్ట్రపతి దృష్టికి లేఖ ద్వారా తీసుకుని వెళ్లారని అన్నారు. ఎస్టీయూ గుం టూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ బాజీ, యామర్తి శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పొన్నూరు : 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పొన్నూరు పట్టణంలో ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కె.రత్నబాబు ఏఐటీయూసీ నాయకులతో కలిసి పొన్నూరు పట్టణంలోని ఆటోస్టాండ్ వద్ద గురువారం ఆవిష్కరించారు. పొన్నూరు పట్టణ కార్యదర్శి జంపని గోవిందరాజు, మిక్కిలి బాబురావు, ట్రెజరర్ సుబ్బయ్య, ఏఐటీయూసీ పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆరేటి రామారావు పాల్గొన్నారు.

ఉత్తమమైన పోలీస్ సేవలు అందించేందుకు కృషి

- గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర- గుంటూరు కలెక్టరేట్ : నూతన సంవత్సరంలో సరికొత్త ప్రణాళికలతో ప్రజలకు ఉత్తమమైన పోలీస్ సేవలు అందించేందుకు కృషి చేయాలని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. నూతన సంవత్సరం 2026లోకి అడుగుపెట్టిన శుభ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ వకుల్ జిందల్‌ను పోలీస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి, కేక్ కట్ చేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖను మరింత సమర్థవంతంగా నడిపిస్తూ, సరికొత్త విధానాలు, ప్రణాళికలతో పోలీస్ అధికారు లకు మార్గనిర్దేశం చేస్తున్న ఎస్పీ నాయకత్వం, పాలనాదక్షత, సేవాభావాన్ని కొనియాడుతూ అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు ఉత్తమమైన, నాణ్యమైన పోలీస్ సేవలు అందించడంలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని, జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం భవిష్యత్తులో కూడా సమన్వయంతో, అంకితభావంతో విధులు నిర్వర్తించాలని ఎస్పీ పోలీస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు జీవీ రమణ మూర్తి(అడ్మిన్), ఏటీవీ రవికుమార్(ఎల్అండ్ఓ), కె.సుప్రజ (క్రైమ్స్), ఏ.హనుమంతు(ఏఆర్), పోలీస్ కార్యాలయ ఏఓ వెంకటేశ్వరరావు, తెనాలి, తుళ్లూరు, గుంటూరు ఈస్ట్, వెస్ట్, సౌత్, నార్త్, ట్రాఫిక్, సీసీఎస్ డీఎస్పీలు, ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బీ సీఐ అలహరి శ్రీనివాస్, సూపరింటెండెంట్లు, ఆయా సబ్ డివిజన్ల సీఐలు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అంధులు, బధిరులతో కలెక్టర్ న్యూయర్ వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరుసిటీ: నూతన సంవత్సర వేడుకలను అంధులు, బదిరులతో ప్రారంభించి వారిలో స్ఫూర్తిని, మధురానుభూతిని నింపారు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా. బ్రాడిపేటపేటలో ఉన్న షిరిడీ సాయి దీనజనుల సేవా సమితి ఆశ్రమంలో బధిర విద్యార్థులకు నూతన సంవత్సరం సందర్భంగా దుప్పట్లు, పండ్లను గురువారం పంపిణీ చేశారు. విద్యార్థుల చదువు, పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. జీవితంలో ఏమి కావాలని కోరుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఏమి కావాలో స్పష్టమైన కోరికతో దానిలో ఉన్నట్లు ప్రతి క్షణం ఊహించుకుంటూ ఉండటం వలన కలలు నిజమౌతాయని సూచించారు.

శివాలయాన్ని సందర్శన

విశాలాంధ్ర-పెదకాకాని: మం డల కేంద్రమైన పెదకాకాని లోని శివాలయాన్ని గురువారం కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదె ండ్ల బ్రహ్మ చౌదరి సందర్శిం చారు. వీరికి అలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం బ్రహ్మం చౌదరి స్వామివారికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. బ్రహ్మం చౌదరికి స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటం, ప్రసాదంను అందజేశారు.

కురగల్లు పీఏసీఎస్ నిధుల దుర్వినియోగం కేసులో సీఈఓ అరెస్ట్

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి మండలం కురగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పీఏసీఎస్) నిధుల దుర్వినియోగం కేసులో మరో నిందితుడిని గుంటూరు జిల్లా సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పటికే ఈ కేసులో కురగల్లు సీఈవో రాయల రమేష్ బాబును అరెస్టు చేసిన విషయం విదితమే. సీసీఎస్ డీఎస్పీ బీవీ మధు సూదన రావు కేసుకు సంబంధించిన వివరాలను గురువారం మీడియాకు వెల్లడిం చారు. మంగళగిరి మండలం కురగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్(సీఈఓ) రాయల రమేష్ బాబు మరికొంత మంది ఉద్యోగులతో కలసి మోసపూరిత కార్యకలాపా లకు పాల్ప డుతూ సొసైటీ డిపాజిటర్ల నుంచి డిపా జిట్లు సేకరించి వారికి నకిలీ బాండ్లను జారీ చేసి వాటినే ఒరిజినల్ బాండ్లుగా నమ్మించి డిపాజిటర్లకు తామే నేరుగా వడ్డీని చెల్లిస్తూ డబ్బును బ్యాంకులో జమ చేయ కుండా ఆ నిధులను దారి మళ్ళించి 72 మంది డిపాజిటర్ల వద్ద నుంచి రూ.8,50,93, 947లు స్వాహా చేశారు. కురగల్లు పీఏసీ ఎస్‌లో 112 నకిలీ డిపాజిట్ బాండ్లను జారీ చేసి రైతులను మోసగించారని పీఏసీఎస్ చైర్మన్ శీలం గోపయ్య మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో అప్పట్లో ఫిర్యాదు చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును గుంటూరు సీసీఎస్ డీఎస్పీ బీవీ మధుసూదనరావు దర్యాప్తు చేపట్టారు. కురగల్లు సీఈవో రాయల రమేష్ బాబుతో పాటు యర్రబాలెం పీఏసీఎస్ సీఈవో తాడి బోయిన శ్రీకాంత్ పాత్ర కూడా ఉందని నిర్ధారించుకొని అతని కదలికలపై నిఘా ఉంచి బుధవారం మంగళ గిరి ఆర్టీసీ బస్టాండ్ వద్ద అరెస్టు చేశారు.

రేపటి నుంచి కేఎల్‌యూలో

సౌత్‌జోన్ అంతర్ వర్సిటీ బ్యాడ్మింటన్

విశాలాంధ్ర-తాడేపల్లి: కేఎల్ యూనివర్సి టీలో ఈ నెల 3 నుంచి 5 వరకు సౌత్ జోన్ అంతర్ యూనివర్సిటీల పురు షుల బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు కేఎల్‌యూ వైస్‌చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ గురువారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన విశ్వవిద్యాలయ ప్రో వైస్‌చాన్సులర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, క్రీడల డైరెక్టర్ డాక్టర్ కె.హరి కిషోర్, ఐక్యు ఏసీ డీన్ డాక్టర్ రామకృష్ణలతో కలిసి పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ టోర్నమెంట్‌లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 128 విశ్వ విద్యాలయాల నుంచి సుమారు 900 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాఫ్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు, గౌరవ అతిథిగా పున్నయ్య చౌదరి పాల్గొంటా రని తెలిపారు. క్రీడల్లో పాల్గొనేందుకు వస్తున్న క్రీడాకారులకు అన్ని వసతు లతో కూడిన అంతర్జాతీయ ప్రమాణాల ఇండోర్ స్టేడియంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎస్ఆర్ఎంలో న్యూయర్ సంబరాలు

విశాలాంధ్ర-మంగళగిరి: ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో గురువారం నూతన సంవత్సర సంబరాలు ఘనంగా జరిగాయి. వైస్ ఛాన్సలర్ ఆచార్య సిహెచ్ సతీష్ కుమార్, ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ విజయ్ (ఇల్లి నాయిస్ యూనివర్సిటీ, అమెరికా) న్యూఇయర్ కేక్ కట్ చేసి ఉద్యోగులు, ప్రొఫెసర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం ఉద్యోగులందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలనీ, కోరుకున్న లక్ష్యాలను చేరుకోవాలని వైస్‌ఛాన్సలర్ సతీష్ కుమార్ ఆకాంక్షించారు. మానవ వనరుల విభాగం ఏర్పాటు చేసిన లక్కీ డిప్ కార్యక్ర మంలో ఉద్యోగులు, ప్రొఫెసర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లక్కీ డిప్ మొదటి విజేతగా ఎంపికైన అసిస్టెంట్ రిజిస్ట్రార్ జి.సురేశ్, ద్వితీయ, తృతీయ విజేతలుగా నిలిచిన రాహుల్, శ్రీకాంత్‌లకు వీసీ సతీష్ కుమార్, డాక్టర్ విజయ్, రిజిస్ట్రార్ ఆర్.ప్రేమ్‌కుమార్‌లు బహుమతులను అందజేశారు.

ఐజీకి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నూతన సంవత్సరం సందర్భంగా గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠీని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఐజీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు జీవీ రమణమూర్తి, ఏటీవీ రవికుమార్, ఏ.హనుమంతు, ఎస్బి డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బి సీఐ అలహరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గుంటూరు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు ఐజీని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలు, మొక్కలు అందజేశారు.

ఘనంగా గోవాడ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి పాత బస్టాండ్ సెంటర్‌లోని గుడ్ విల్ ముస్లిం సంక్షేమ కార్యాలయంలో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండీ ఇబ్రహీం ఆధ్వర్యంలో గురువారం టీడీపీ సీనియర్ నాయకులు గోవాడ దుర్గారావు జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను గోవాడ కట్ చేశారు. పలువురు నాయకులు గోవాడను శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో టీడీపీ అభివృద్ధికి గోవాడ ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ ధ్రాన కార్యదర్శి షేక్ రియాజ్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు గౌడ్, నాయకులు జొన్నాదుల బాలకృష్ణ, అన్నం నాగబాబు, గోసాల రాఘవ, గల్ఫ్ సుభాని, మేకా గోపి, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా ఇటు పార్టీ శ్రేణులు అటు అభిమానులు నాపట్ల చూపిస్తున్న అనంతమైన ఆదరాభి మానాలను నాలో ఊపిరి ఉన్నన్నాళ్ళు నా గుండెల్లో పదిలంగా దాచుకుంటానని ఎమ్మెల్సీ, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి అన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్ అధ్యక్షతన జరిగిన తొలుత సమాజ హితాన్ని కాంక్షిస్తూ సర్వమత ప్రార్థనలు జరిగాయి. తర్వాత పలువురు నేతలు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి న్యూ ఇయర్ కేక్ కట్ చేశారు.

సీపీఐ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - వినుకొండ: సీపీఐ కార్యాలయం శివయ్య భవన్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. సీపీఐ వంద సంవత్సరాల పండుగలో భాగంగా సీపీఐ కార్యాలయాన్ని ఇప్పటికే రంగు రంగులతో శోభాయమానంగా తీర్చిదిద్దగా, మరల నూతన సంవత్సరం సందర్భంగా మరింత కొత్త రూపం తెచ్చారు. సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ. మారుతి వరప్రసాద్, సిపిఐ సీనియర్ నాయకులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సంద్రపాటి సైదా, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, శావల్యాపురం సీపీఐ మండల కార్యదర్శి ఆర్. వందనం, ఎస్కే కిషోర్, సీపీఐ నాయకులు శివయ్య భవన్‌లో ఉండగా పలు ప్రజాసంఘాలు, కార్మికుల సంఘాలు, నాయకులు, టైలర్స్ అసోసియేషన్ నాయకులు, ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నేతలు, ఇలా పలు కార్మిక వార్డ్‌లోని నాయకులు పెద్ద ఎత్తున సీపీఐ కార్యాలయానికి వచ్చి సీపీఐ నేతలకు శుభాకాంక్షలు తెలిపారు. సీపీఐ నాయకులు మల్లికార్జున, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాచపూడి ఏసు పాదం, సంపెంగుల అబ్రహం, రాజు, కంచర్ల కోటేశ్వరరావు, సాయి, పచ్చి గొర్ల ఏసు, తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో : సీపీఐ శతాబ్ది సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సీపీఐ మండల కార్యదర్శి ఎస్కే మస్తాన్ బుజ్జి సీపీఐ నాయకులు కార్యకర్తలు ప్రజలకు రైతులకు కార్మిక సంఘాలు, అన్ని వర్గాల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యాలయంలో సీనియర్ నాయకులు పున్న కోటేశ్వరావు కేక్ కటింగ్ చేశారు. ఆయన మాట్లాడుతూ వందేళ్ళ చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ దేశం ప్రజల హక్కుల కోసం పేద ప్రజల కోసం కార్మికుల శ్రమకు గౌరవం కల్పించే విధంగా పోరాటం కోసం నిరంతరం ముందుండి నడిపించిందని గుర్తు చేశారు. దేశంలోనే రైతులు కార్మికులు దళితులు గిరిజనులు మహిళలు మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఐ ఎప్పటికప్పుడు గళమెత్తుతుందని పేర్కొన్నారు. భూమి ఉపాధి ఆహారం విద్య ఆరోగ్యం వంటి మౌలిక హక్కుల కోసం జరిగిన ప్రతి ఉద్యమంలో సిపిఐ భాగస్వామిగా నిలిచిందన్నారు. ఎస్కే మస్తాన్ బుజ్జి మాట్లాడుతూ 2026 సంవత్సరం ప్రజా ఉద్యమాలకు మరింత బలం చేకూర్చే సంవత్సరం గా నిలవాలని ఆయన కోరినారు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగ వ్యవసాయ సంక్షోభం, కార్మిక హక్కుల వంటి సమస్యలపై సమిష్టి పోరాటాలు అవసరమని తెలిపారు. ఈ పోరాటాల్లో సీపీఐ నాయకులు కార్యకర్తలు ప్రజలతో కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సీనియర్ నాయకులు సంపంగుల ఏడుకొండలు మాట్లాడుతూ రైతు వ్యతిరేక విధానాలు కార్మిక వ్యతిరేక చట్టాల కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, చివరగా 2026 నూతన సంవత్సరం ప్రజలందరికీ మంచి ఆరోగ్యం ఐక్య పోరాటం విజయాలు తీసుకురావాలని కొనియాడారు. అలాగే సిపిఐ శతాబ్ది సంవత్సరం ప్రజా ఉద్యమాల చరిత్రలో మరో కీలక అధ్యాయంగా నిలవాలని కొనియాడారు. కార్యక్రమంలో సుభాని, నరసయ్య, మదార్ వలి, ఎస్కే మీర్స బుడే, అన్వర్ శ్రీను, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నేరవేర్చిన ఘనత ఏన్డీయేదే : ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: 2025 లో కష్టాలు, సవాళ్లను అధిగమించి మరీ కూటమిప్రభుత్వం సూపర్-6ను సూపర్ హిట్ చేసిందని, ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు, చెప్పనివాటినికూడా అమలు చేసిన ఏకైక నాయకుడు దేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్కరేనని మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కూటమిశ్రేణులు, ప్రజలు, అభిమానుల సమక్షంలో తన నివాసం వద్ద కోలాహలంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ప్రత్తిపాటి.. అభిమానులు తీసుకొచ్చిన 360, 200కిలోల కేక్‌ను కట్ చేశారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పేందుకు వేలా దిగా వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన ప్రత్తిపాటి. అందరితో ఫోటోలు దిగారు. అభిమానులు భారీ గజమాలతో ప్రత్తిపాటి సన్మానించి, తమ అభిమానం చాటుకున్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో ఏ లోటూ లేకుండా ప్రజలకు అభివృద్ధిని చేరువచేశామని, జాతీయ రహదారి బైపాస్ విస్తరణతోపాటు, కొండవీడు కోట అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు ప్రత్తిపాటి చెప్పారు. నియోజకవర్గ ప్రజలకోసం 100పడకల ఆసుపత్రి, 1000 మంది సామర్థ్యంతో ముస్లిం మైనారిటీ బాలికల పాఠశాల, ఎస్సీ, బీసీ గురుకుల పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేశామన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు, వెంకయ్య నాయుడు చేతుల మీదుగా ప్రారంభిం చిన అభివృద్ధి పనులన్నింటినీ ఈ ప్రభుత్వంలోనే పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.

ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్‌లో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్‌లో నూతన సంవత్సర వేడుకలు ఆ హాస్పటల్ అధినేత, ఏపీ ఐడీసీ చైర్మన్ దేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేగల ప్రభాకర్ హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది నడుమ కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2026 సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

'జైన్ హైస్కూల్' లో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక సంగడిగుంటలోని జైన్ హై స్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలు గురు వారం ఘనంగా నిర్వహిం చారు. స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మహమ్మద్ మున్నూ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మున్నూ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక విద్యా ప్రమాణాలతో విద్యార్థులను తీర్చిదిద్దడమే జైన్ హై స్కూల్ లక్ష్యమని అన్నారు. విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు కలిగిన విద్యార్థులను తయారు చేయడంలో తమ విద్యాసంస్థ ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో సైతం రాష్ట్రస్థాయి ఫలితాలు సాధిస్తూ జైన్ హై స్కూల్ రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుస్తోందని చెప్పారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో 590 మార్కులకు పైగా సాధించిన ప్రతి విద్యార్థికి రూ.25,000 నగదు బహుమతి అందజేస్తానని ప్రకటించడం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పి.కనకదుర్గ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి వాలీబాల్, కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

విశాలాంధ్ర-పెదకూరపాడు: ఈనెల 2వ తేదీ నుంచి 3వ తేదీ వరకు జిల్లా స్థాయిలో వాలీబాల్,కబడ్డీ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు జరుగుతాయని జన చైతన్య సమితి ప్రతినిధులు తుళ్లూరి సాంబశివరావు వీలుతోటి అనిల్ కుమార్ తెలిపారు. మేర యువభారత్ గుంటూరు, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ సౌజన్యంతో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా స్థాయిలో ఈక్రీడా పోటీలు పెదకూరపాడులోని జీఆర్‌సీఆర్‌కే శ్రీ చైతన్య స్కూల్ క్రీడా ప్రాంగణంలో ఈ పోటీలు జరుగుతాయని వివరిం చారు. ఈపోటీలలో 16 నుండి 29 సంవత్సరాలలోపు యువతి యువకులు పాల్గొనవచ్చని వివరించారు. కబడ్డీ, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, పరుగు పందెం, షాట్‌పుట్, లాంగ్ జంప్ పోటీలను నిర్వహించనునట్లు తెలిపారు. జిల్లాస్థాయి క్రీడా పోటీలలో విజేతలకు కేంద్ర ప్రభుత్వానికి చెందిన సర్టిఫికెట్లును బహుకరించినట్లు వారు వివరించారు. వివరాలకు 8886777 767, 9848977677 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని వారు కోరారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

విశాలాంధ్ర-యడ్లపాడు:పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం అని, పేద కుటుంబాలు వైద్యకోసం దరఖాస్తు చేసిన వెంటనే సీఎం నిధులు మంజూరు చేస్తున్నారని తిమ్మాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్లినేని వీరశేఖర్ అన్నారు. గురువారం తిమ్మాపురం గ్రామంలో మంత్రి నారా లోకేష్ కృషి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సహకారంతో మంజూరైన రూ 9 లక్షల 51 వేల విలువైన చెక్కును స్థానిక టీడీపీ నాయకులు అందజేశారు. మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో టీడీపీ నాయకులు స్వయ ంగా లబ్ధిదారుని ఇంటికి వెళ్లి చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్లినేని వీరశేఖర్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సహా యం కోరిన ప్రతి ఒక్కరికి సీఎం సహాయనిధి సాయం మంజూరు అవుతు ందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పాపశాని రాజేశ్వరి, గ్రామ అభివృద్ధి చైర్మన్ పావులూరి పిచ్చియ్య, యువత నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్నేహితులు, బంధువులు , యువకులు కేకులు కట్ చేసుకొని ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో యువకులు బైక్ లు తిరుగుతూ, విన్యాసాలు చేసుకుంటూ, టపాసులు కాల్చుస్తూ సరదాగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు.మహిళలు తమ ఇళ్ళు ముందు నూతన సంవత్సరమునకు స్వాగతం పలుకుతూ రంగురంగుల ముగ్గులు వేశారు.ఈ సందర్భంగా మండలంలో అన్ని గ్రామాల్లో గల ఆలయాలను, చర్చిలను,మసీదులను భక్తులు, మహిళలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.అనంతరం అక్కడ భారీ అన్నదానం చేశారు.మండలంలో అన్ని గ్రామాల్లో బుధవారం రాత్రి నుండి నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమయ్యాయి.మండలంలో అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు నరసరావుపేట వెళ్లి తమ అభిమాన నాయకులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మండలంలో అన్ని గ్రామాల్లో గల వైన్స్ షాపులు మద్యం ప్రియులతో కళకళలాడినాయి.చికెన్,మటన్ షాపుల్లో భారీగా అమ్మకాలు జరిగాయి.ఈ వేడుకల్లో భాగంగా మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

బొల్లా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-వినుకొండ: వైసీపీ పార్టీ పిఏసి సభ్యులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మ నాయుడుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర ప్రారంభాన్ని పురస్కరించుకుని వినుకొండ పట్టణంలోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఉదయం నుంచే పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మ నాయుడుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొల్లా బ్రహ్మనాయుడుని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. గజమాలలు, శాలువాలతో ఆయనను ఘనంగా సత్కరించి నూతన సంవత్సర అభినందనలు తెలియజేశారు. కార్యాలయం అంతా పండుగ వాతావరణాన్ని తలపిస్తూ సందడి నెలకొంది.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర- దుర్గి: మండల కేంద్రమైన దుర్గి శ్రీసత్య సాయి మందిరంలో గురువారం 125 మంది పేద వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. గ్రామానికి చెందిన కపలవాయి వేణుగోపాల సుబ్రహ్మణ్యం వర్ధంతి సందర్భంగా ఈకార్యక్రమాన్ని తలపెట్టారు.ఆధ్యాత్మిక చింతన కలిగిన వేణుగోపాల సుబ్రహ్మణ్యం శ్రీసత్యసాయి బాబా మందిరం నిర్మాణానికి 17 సెంట్లు స్థలం ఇచ్చి మందిరం కట్టించాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2001 జనవరి 2వ తేదీన ప్రారంభమై ఈరోజు వరకు మందిరంలో అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయంటే వేణుగోపాల సుబ్రహ్మణ్యం ముందు చూపే అన్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకురాలని శిష్యులు స్వామివారిని ప్రార్ధన ద్వారా వేడుకున్నారు.నూతన సంవత్సర ప్రవేశం, తొలత బాబా భక్తమండలి మందిరం చుట్టూ ఉదయాన్నే ఓంకారమ్, సుప్రభాతం, స్వామివారి నామ కీర్తనలు,మధ్యాహ్నం పూజా, నారాయణ సేవ కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో వేణుగోపాల సుబ్రహ్మణ్యం కుమారుడు కపలవాయి పెద్ద అప్పారావు, అన్నదాన పథకం నిర్వహకులు పలుచూరి సుబ్బారావు, చీదెళ్ళ రత్తయ్య,పల్లె వెంకటరెడ్డి, బచ్చు క్రిష్టమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి బ్రోచర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర- దుగ్గిరాల : జంపాల కాంప్లెక్స్ నందు దోస్త్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు సంబంధించిన బ్రోచర్లను గురువారం ఆవిష్కరించారు. 11న జంపాల కళ్యాణ మండపంలో దోస్త్ వన్ సేవ ట్రస్ట్ మణిపాల్ హాస్పటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నారు.,13న మండలం గ్రామాల్లోని విద్యార్థి విద్యార్థులకు వాలీబాల్,కబాడీ,క్రికెట్, పోటీలతో పాటుగా చిత్రలేఖనం, క్విజ్ వకృత్వ పోటీలు నిర్వహించనున్నారు. 14న రైలు పేటలో భోగిమంటలు,కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు,హరిదాసు కీర్తనలు,గంగిరెద్దుల విన్యాసాలతో పాటుగా మహిళలకు రంగవల్లులు, వంటల పోటీలు నిర్వహించి,విజేతలకు నగదు బహుమతులతో పాటుగా మెమొంటాలను అందించమన్నారు. దోస్త్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ, గౌరవ అధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు,ఇన్సాన్ గ్యాస్ అధినేత గద్దె అనసూయ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొంగర జోగేంద్ర ప్రసాద్, మాజీ యార్డ్ చైర్మన్ కొండపనేని చటర్జీ, గ్రామ సర్పంచ్ బానావత్ ఖుషి భాయ్, ఎన్నారై పి4 సభ్యులు జంపాల సుబ్బారావు,పసుపులేటి గణేష్, గ్రామస్తులు దోస్తు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. రైలుపేట చేరుకొని,అన్న క్యాంటీన్ వద్ద కేకును కట్ చేసి ప్రత్యేక పదార్థాలను పేదలకు పంపిణీ చేశారు.

లూథరన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర- పెదకూరపాడు: మండల కేంద్రమైన పెదకూరపాడులో లూథరన్ చర్చి దేవా లయంలో జనవరి ఒకటో తేదీ నూతన సంవత్సర పురస్కరిం చుకొని లూథరన్ చర్చి దేవా లయ కమిటీ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అత్తిమల్ల రమేష్, ఎక్స్ ఎంపీపీ గొల్ల బాబురావు, నీటి సంఘం డిస్ట్రిబ్యూటర్ వడ్లమూడి అప్పారావు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శాంతిమార్గంలో సన్మార్గం వైపున ప్రేమ అనురాగాలతో విశ్వాసంతో అందరూ కలిసిమెలిసి ఉండే విధంగా ఉండా లని, లోక రక్షకుడైన ఏసుప్రభు దయాజాలి కలిగి ఉండాలని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. లూథరన్ చర్చి పాస్టర్ కిరణ్ ప్రత్యేక ప్రార్థ నలు నిర్వహించారు అనంతరం వృద్ధులకు అల్పాహారం పంపిణీ చేశారు. చర్చి ఆలయ కమిటీ నిర్వాహకులు కామేశ్వరరావు పాల్గొన్నారు.

తులసీ గ్రూప్ ఆధ్వర్యంలో నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక అరండల్ పేటలోని యోగి భవన్‌లో నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు తులసి గ్రూప్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తులసి గ్రూప్ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు, ఉగ్గిరాల సీతారామయ్యలు హాజరై భరతమాత చిత్ర పటానికి పూలమాల అర్పించారు. ఈ సందర్భంగా రామచంద్ర ప్రభు మాట్లాడుతూ రైతు సోదరులు, ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని ఆకాంక్షించారు. అందరూ దేశాభివృద్ధికి పాడుపడాలని, చేసే ప్రతి పనిలో దేశ సుభిక్షాన్ని, సౌభాగ్యాన్ని చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త మలిశెట్టి సుబ్బారావు, కార్పొరేటర్ దాసరి లక్ష్మీదుర్గ, వాసు, గోరంట్ల కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మావతి, సూరి, దాసరి రవి, కంశెట్టి వెంకటేశ్వరరావు, కన్నా మార్కండేయులు, ఉగ్గిరాల అంకమ్మరావు, పసుపులేటి రమణయ్య, బొజ్జ ఆదినారాయణ, సుబ్రహ్మణ్యం, పూర్ణ చంద్రరావు, వెంకటేశ్వరరావు, వివేకానంద శ్రీనివాసరెడ్డి, రమేష్, మామిడి రాము, అల్లం శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగులు కీలక భాగస్వామ్యం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నూతన సంవత్సరం సందర్భంగా ఏపీ ఎన్‌జీజీఓ అసోసియేషన్ గుంటూరు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు, కార్యదర్శి ఎ.శ్యామ్ సుందర్ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్.నాగూర్ షరీఫ్‌ల ఆధ్వర్యంలో జిల్లా, నగర కార్యవర్గ సభ్యులు, మహిళా వింగ్ సభ్యులు గుంటూరులో వివిధ కార్యాలయాల అధికారులను కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారి సంఘ డైరీని అందజేశారు. తొలుత జిల్లా కలెక్టర్ షేక్.తమీమ్ అన్సారీయాను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, గుంటూరు జిల్లా ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ ఎన్.చంద్రశేఖరరెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి ఎం.పద్మావతి, మెడికల్ అండ్ హెల్త్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ శోభారాణి, డిఎంహెచ్ఓ డాక్టర్ కె.విజయలక్ష్మీని, జిల్లా మలేరియా అధికారి కె.సుబ్బరాయణం, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ బి.శ్యాం ప్రసాద్, ఎస్ఈ ఇరిగేషన్ సర్కిల్ వెంకటరత్నం, పలు అధికారులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అసోసియేషన్ గుంటూరు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగులు రాష్ట్ర అభివృద్ధిలో కీలక భాగస్వామ్యం వహించి రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతున్నట్లు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల సమస్యలు, ఆకాంక్షలు ఈ నూతన సంవత్సరంలో నెరవేరుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. అనంతరం ఏపీ ఎన్‌జీఓ హోం నందు విభిన్న ప్రతిభావంతుల ఉద్యోగుల సంఘం టేబుల్ క్యాలెండర్‌లను, ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరెడ్డి, గోపీచంద్‌లు ఘంటసాల శ్రీనివాసరావు సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు నగర శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌పీఎస్ సూరి, కళ్యాణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీధర్‌రెడ్డి, వెంకటరెడ్డి, బి.కృష్ణ కిషోర్, జానీబాష, కె.విజయ్, ఉమెన్ వింగ్ సభ్యులు వాణి, విజయలక్ష్మీ, ఇతర కార్యవర్గ సభ్యులు అనిల్, పాల్ ప్రసాద్, నరసింహారావు, శ్రీనివాసరావు, దుర్గారావు, అంకమ్మరావు, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

19న గుంటూరు జిల్లా ఏపీ ఎన్‌జీజీఓ అసోసియేషన్ ఎన్నికలు

విశాలాంధ్ర-గుంటూరువైద్యం : ఏపీ ఎన్‌జీఓస్ రాష్ట్ర అధ్యక్షులు ఆలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివి రమణలు ఏపీ ఎన్‌జీజీఓ అసోసియేషన్ గుంటూరు జిల్లాకు ఎన్నికలు నిర్వహి ంచనున్నది. కిలారు జగదీశ్వరరావును ఎన్నికల అధికారిగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నియమి ంచారు. దీంతో ఆయన గుంటూరు జిల్లా శాఖకు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఈ షెడ్యూల్ ప్రకారం జిల్లా శాఖలోని అధ్యక్ష, కార్యదర్శులతో సహా 17పోస్టులకు జనవరి 4న నామినేషన్ స్వీకరణ..జనవరి 19న ఓటింగ్ జరుగుతుందని ఎన్నికల అధికారి పేర్కొన్నారు. ఈ ఎన్నికల నందు గుంటూరు సిటీ, ప్రత్తిపాడు, దుగ్గిరాలు, అమరావతి, మంగళగిరి, తెనాలి, పొన్నూరు తాలూక యూనిట్లకు చెందిన 256 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుని ఏపీ ఎన్‌జీజీఓ సంఘం గుంటూరు జిల్లా శాఖకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటారని ఆయన గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - వినుకొండ: నూతన సంవత్సర ప్రారంభాన్ని పురస్కరించుకుని వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ చీఫ్ విప్ వారి కార్యాలయం జనసందోహంతో కిక్కిరిసిపోయింది. గురువారం ఉదయం నుంచే ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు కి శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రజలు, నాయకులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు జీవీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేశారు. గజమాలలతో, శాలువాలతో ఆయనను ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల నుంచి తరలివచ్చిన కార్యకర్తలతో కార్యాలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. జీవి మాట్లాడుతూ తనపై చూపిస్తున్న ఈ ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలుపుతూ, నియోజకవర్గ ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.

సాహితి, లలిత కళ ఆత్మీయ కవి సమ్మేళనం

బొల్లిముంతకు ఘన సన్మానం

విశాలాంధ్ర, తెనాలి : విశ్వసాహితీ కళా వేదిక శ్రీకృష్ణదేవరాయ కళావేదిక ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలలో భాగంగా సాహితీ, లలిత కళ ఆత్మీయ కవి సమ్మేళనం నిర్వహించారు. గురువారం తెనాలి సిపిఐ కార్యాలయంలో జరిగిన ఈ సభకు సహజ కవి ఐనాల మల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సభలో బొల్లిముంత కృష్ణ మాస్టారుకు ఘన సన్మాన కార్యక్రమం జరిగింది. అయినాల మల్లేశ్వరరావు సన్మానపత్రం రచించగా, అభ్యుదయ కవి, సినీ రచయిత బొల్లిముంత శివరామకృష్ణపై డాక్టర్ రంగిశెట్టి రమేష్ రచించిన గేయాన్ని ముఖ్య అతిథులుగా పాల్గొన్న విశ్వ సాహితీ కళా వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు కొల్లి రమావతి శ్రీకృష్ణదేవరాయ కళావేదిక మరియు రంగిశెట్టి ఫౌండేషన్ చైర్మన్ గంగాశ్రీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొల్లిముంత కృష్ణ మాస్టారును గజమాల, పట్టు శాలువా, సన్మాన పత్రంతో ఘనంగా సన్మానించి సత్కరించారు. డాక్టర్ రంగిశెట్టి రమేష్ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు గాయకులు తమ గానాన్ని వినిపించగా, కవులు తమ కవితామృతాన్ని నినిపించారు. కళాకారులు, గాయకులు బొల్లిముంత కృష్ణ కళాసేవకు చేసిన విశేష కృషిని వివరించారు. కార్యక్రమంలో బెజ్జంకి నాగమణి, వసంత యామిని, శ్రీదేవి, రంగిశెట్టి నరసింహారావు, వినుకొండ శ్రీరామ మూర్తి, తన్నీరు శివశంకర్, చందు సూర్య, కె.విజయసారధి, బెల్లంకొండ వెంకట్, మానేపల్లి నరసింహాచారి, షేక్ అస్మతున్నీసా దొంతు ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

కోటప్పకొండశ్రీ త్రికోటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎంపీ లావు దంపతులు

విశాలాంధ్ర - వినుకొండ: కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి వారిని నూతన సంవత్సరం సందర్భంగా దర్శించుకున్న ఎంపీ లావు కృష్ణ దేవరాయలు దంపతులు మరియు జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు.

గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల పరిధిలోని గ్రామాల్లో గురువారం ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. బుధవారం రాత్రి కేకులు కట్ చేసి 2026 సంవత్సరానికి స్వాగతం పలికారు. గురువారం దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ షేక్ జబీన్, ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావుకు అధికారులు పుష్పగుచ్చాలు,పండ్లు,స్వీట్స్ అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేకులు కట్ చేసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయంలో ఐ. సునీత కేకును కట్ చేసి సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలహారాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పసుపులేటి సాయి చైతన్య,మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, కార్యాలయ ఏవో వి. చంద్రమోహన్, డిప్యూటీ ఎంపీడీవో కే జవహర్లాల్ నెహ్రూ, ఏపీవో మధుబాల, ఎంపీటీసీ సభ్యురాలు చిలువూరు మరియ రోజమ్మ, మైనార్టీ నాయ కులు ఎండి నిజాముద్దీన్, పంచాయతీ కార్యదర్శులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. తదుపరి పంచాయతీ కార్యాలయం నందు గ్రామ సర్పంచ్ బాణావత్ కుషిభాయ్ కేకును కట్ చేసి సచివాలయ సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్నారై జంపాల సుబ్బారావు వల్లూరు నరసింహారావు గద్దె వాసు, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఆహార పదార్థాలను వృధా చేయవద్దు

విశాలాంధ్ర- పెదకూరపాడు: అన్నం పరబ్రహ్మా స్వరూపమని దయచేసి మిగిలిన ఆహార పదార్థాలను వృధా చేయవద్దని జన చైతన్య సమితి స్వఛరేద సంస్థ కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు అన్నారు. పెదకూరపాడు డిటిడిసి కొరియర్ నిర్వహకులు మధు, భాష నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పేదలకు పెట్టేందుకు వండించిన చికెన్, మటన్ దమ్ బిర్యానిని పెదకూరపాడు మండలంలోని 75 తాళ్లూరు బుడగ జంగాల కాలనీలో గురువారం జనచైతన్య సమితి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సాంబశివ రావు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో పేదలకు పెట్టేందుకు భోజనం సిద్ధం చేసిన మధు, భాష అభినందనీయులు అన్నారు. ఈకార్యక్రమంలో జన చైతన్య సమితి వ్యవ స్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు, బాలు,రాజేష్ పాల్గొన్నారు.

అమ్మవారి పూజా పుస్తకాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-దాచేపల్లి : పెనుగంచి ప్రోలులోని తిరుపతమ్మ అమ్మవారి మాలధారణ ప్రచార సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం నూతన సంవత్సరం సందర్భంగా అమ్మవారి పూజా కార్యక్రమంతో పాటు శరణు ఘోషకు సంబంధించిన పుస్తకాలను భక్తులు, స్వాములు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమితి జాతీయ అధ్యక్షుడు తోకా కృష్ణ స్వామి, రాష్ట్ర అధ్యక్షుడు అన్నం సైదులు మాట్లాడుతూ తాజాగా మండల దీక్ష చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా ఈ నెల 5న అర్థ మండల దీక్ష, 16న 11 రోజుల దీక్ష చేపట్టనున్నట్లు చెప్పారు. స్థానిక శ్రీవీర్ల అంకమ్మ తల్లి ఆలయంలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. తొలుత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంకుకు జాతీయస్థాయి అవార్డు

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : పేద సామాన్య మధ్యతరగతి ప్రజలకు రుణాలు మంజూరులో సరళతరమైన విధానాలు అవలంబించడం కారణంగా కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ చేతుల మీదుగా జాతీయస్థాయి బెస్ట్ బ్యాంక్ అవార్డును అందుకోవడం తమకు గర్వకారణమని కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ బి వేణుగోపాల రెడ్డి తెలిపారు.గాయత్రీ నగర్ లోని కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ బి వేణుగోపాల రెడ్డి మాట్లాడుతూ చాంబర్ ఆఫ్ ఇండియన్ మైక్రో స్మాల్ అండ్ మీడియం సంస్థ డిసెంబర్ 22వ తేదీన న్యూఢిల్లీలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ చేతులమీదుగా బెస్ట్ బ్యాంక్ అవార్డును అందుకున్నట్లు తెలిపరు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి దీపక్ శర్మ ఈ అవార్డులకు న్యాయ నిరే?తగా వ్యవహరించడం జరిగిందన్నారు.తమ బ్యాంకు పేద సామాన్య మధ్య తరగతి ప్రజలకు సులభతరమైన వడ్డీతో అతి తక్కువ సమయంలో రుణాలు అందిస్తోందని, తమ బ్యాంకు చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డును అందించినట్లు ఆయన తెలియజేశారు. 1999వ సంవత్సరంలో విజయవాడ నగరంలో తమ బ్యాంకు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రస్తుతం 12 జిల్లాలలో 50 శాఖలతో కార్యకలాపాలు సాగిస్తున్నట్లు తెలియజేశారు. తమ బ్యాంకు కళ్యాణమస్తు పథకం కింద వివాహ ఖర్చులకు రుణాలు, రైతులు వ్యవసాయ భూమి కొనుగోలు చేసుకునేందుకు రుణాలు, చిరు వ్యాపారులు వారి వ్యాపార అభివ ృద్ధి కోసం రుణాలు, ప్రైవేట్ పాఠశాలలు వాటి అభివృద్ధికి రుణాలు, కోల్డ్ స్టోరేజీలు, గోదాములకు రసీదులపై రుణాలు, గృహ వాహన వ్యక్తిగత రుణాలు అతి తక్కువ వడ్డీకే అందిస్తూ సమాజాభివ ృద్ధికి తమ వంతు క ృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు.విలేకరుల సమావేశంలో బ్యాంకు చీఫ్ క్రెడిట్ ఆఫీసర్ మారుతీ రావు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ పి .హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర -విజయవాడ: నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గురువారం నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఏర్పాటు చేసిన ఎట్ హోమ్ కార్యక్రమంలో సీపీ ఎస్వీ రాజశేఖరబాబు, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు సంబంధించిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సర విజయాలను స్ఫూర్తిగా తీసుకొని 2026లో జిల్లా సమగ్ర అభివృద్ధికి టీమ్ ఎన్టీఆర్ పని చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేసినట్లు సమన్వయంతో పనిచేసి జిల్లాను అన్ని విధాలుగా ముందు నిలిపేలా కృషి చేయాలని సూచించారు.

నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర, విస్సన్నపేట : విస్సన్నపేటలో కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని ఘనంగా వేడుకలు జరిగాయి. కొత్త సంవత్సర వేడుకలకు వివిధ గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో విస్సన్నపేటకు ప్రజలు చేరుకోవటంతో ప్రధాన రహదారి రద్దీగా మారి, గంటల తరబడి ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడ్డాయి. గ్రామంలోని పలు కూడళ్లలో సుమారు 200 బిర్యానీ పాయింట్లు, కేక్‌లు, మిఠాయిల దుకాణాలు ఏర్పాటు చేయటంతో గ్రామం రద్దీగా మారింది. రాత్రి 12గంటల సమయంలో చెదురుమదురు ఘటనలు మినహా, అవాంఛనీయ సంఘటనలు ఏమీ జరగలేదు.

నూతన సంవత్సరంలో అందరికి శుభం కలగాలి : ఫాదర్ మైఖేల్

విశాలాంధ్ర - గుడివాడ : 2026నూతన సంవత్సరం ప్రజలందరికీ శుభం కలగాలని భగవంతుడైన ఆ ఏసుప్రభువు చల్లని చూపు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఫాదర్ గుజ్జుల మైఖేల్, లూయిస్‌రాజులు అన్నారు. బుధవారం అర్ధరాత్రి నుండే ఆర్‌సియం చర్చిలలో క్రైస్తవ విశ్వాసులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక ఏలూరు రోడ్‌లోని మౌంట్ కార్మెల్ ఆర్‌సిఎం దేవాలయం, కోతిబొమ్మ సెంటర్‌లోని అవిలాపురి చిన్న తెరేసమ్మ ఆర్.సి.ఎం.-2 దేవాలయంలో జరిగిన నూతన సంరత్సర వేడుకల్లో క్రైస్తవ విశ్వాసులతో మతాలకు అతీతంగా వేలాది మంది ప్రజానీకం పాల్గొన్నారు. రాత్రి 12 గంటల సమయంలో స్థానిక ఏలూరురోడ్డులోని ఆర్‌సిఎం చర్చిలో ఫాదర్లు గుజ్జుల మైఖేల్, ప్రతాప్, దార రత్నభూషణ్‌లు, గుడ్‌మన్‌పేట విచారగురువు ఫాదర్ మందపాటి లూయిస్ రాజు, దేవకుమార్‌లు మాట్లాడుతూ గత సంవత్సరంలో బాధలు కల్గవచ్చు లేదా, అనందం కల్గవచ్చు అయిన వాటిని మర్చిపోయి ఈ నూతన సంవత్సరంలో ప్రజలకు సుఖశాంతులు కలగాలన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా క్యాథలికులు ప్రపంచ శాంతి కొరకు, ఏసు నామకరణ దినోత్సవాన్ని, మరియు తల్లి మాతృత్వ పండుగను జరుపుకోవటం ఆనందదాయకమన్నారు. క్రీస్తు పుట్టుక, పేరు పెట్టిన దినము నుండి నూతన శకము ప్రారంభమయ్యిందని, ఆనాటి నుండి ప్రపంచ వ్యాప్తంగా క్రీస్తు శకాన్ని లెక్కించటం జరుగుతుందని నేడు మనం 2026లోకి అడుగుపెట్టామన్నారు. క్రీస్తు బోధనలు ప్రత్యేకంగా శాంతి, సమాధానాల కోసమేనన్నారు. నీవలే నీ పొరుగువారిని ప్రేమించాలని క్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలన్నారు. తమకు ఉన్నదానిలో నుండి కొంత పేదలకు సహాయంగా అందిస్తే అది దేవునికి ప్రీతికరమైన విషయమన్నారు. ఈ ఏడాది ప్రతి ఒక్క కుటుంబంలో శాంతి, సమాధానాలు క్రీస్తు అందరికి అందించాలని ప్రత్యేక దివ్య పూజా బలిని సమర్పించారు. అనంతరం కౌన్సిల్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసారు. వేడుకలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సంగీత విభావరి పలువురును ఆకట్టుకుంది. తొలుత రాత్రి 10 గంటల నుండి 12 గంటల వరకు ఫాదర్ మైఖేల్ ఘంటారాధన నిర్వహించి భక్తుల వద్దకు దివ్యమందసంను తీసుకువెళ్ళారు. ఈ కార్యక్రమలో కౌన్సిల్ అధ్యక్షులు ఏలేటి విలియం జోషి, బేజం సువర్ణరాజు, తోట బేనర్జి, సభ్యులు ఆంతోని, క్రీస్తురాజు, భాస్కర్, వి.జీవరత్నం, విచారణ పరిధిలోని సిస్టర్స్, ఉపదేశకులు,చిన్నారులు, వేలాది మంది భక్తులు నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు.

అమ్మ ఆశ్రమంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-తిరువూరు:నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పట్టణ పరిధిలోని అమ్మ ఆశ్రమంలో గురువారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని దివ్యాంగుల జిల్లా నాయకులు తీగల ఆంజనేయులు,రామడుగు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందరభే గా ఆశ్రమంలో కేక్ కట్ చేసి దివ్యాంగులకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న దివ్యాంగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ తీగల ఆంజనేయులు మాట్లాడుతూ, కొత్త సంవత్సరం దివ్యాంగుల జీవితాల్లో ఆశలు,ఆనందం తీసుకురావాలని ఆకాంక్షించారు.సమాజం దివ్యాంగుల పట్ల మరింత సానుకూల ద ృక్పథంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ వేడుకల్లో అమ్మ ఆశ్రమ నిర్వాహకు లు బొమ్మదేవర రవిచంద్ర, వెల్లంకి ఉదయ్, రమేష్ మాస్టర్‌తో పాటు ఆశ్రమంలో నివసిస్తున్న దివ్యాంగులు పాల్గొన్నారు.బొమ్మదేవర రవిచంద్ర సిపిఐ ప్రజానాట్య మండలి గాయకుడిగా వ్యవహరిస్తూ, దివ్యాంగుల సంక్షేమం కోసం ఆశ్రమం ద్వారా సేవలు అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.నూతన సంవత్సర వేడుకలు సాదాసీదాగా,ఆత్మీయ వాతావరణం లో జరిగాయని, ఇలాంటి కార్యక్రమాలు దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు దోహదపడతాయని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

వాసవి క్లబ్ నూతన అధ్యక్షుడిగా దేవిశెట్టి

విశాలాంధ్ర-తిరువూరు:పట్టణంలో వాసవి క్లబ్‌కు 2026 సంవత్సరానికి సంబంధించిన నూతన కార్యవర్గ నియామకాలు గురువారం నిర్వహించారు.ఈ సందరభే గా తిరువూరు వాసవి క్లబ్ అధ్యక్షుడిగా మాజీ కనకదుర్గ మల్లీశ్వరి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు దేవిశెట్టి బాలక ృష?ను నియమించినట్లు క్లబ్ ప్రతినిధులు తెలిపారు.అదేవిధంగా వాసవి యువసేన అధ్యక్షుడిగా అత్యం హరిక ృష?, వాసవి వనిత సమైఖ్య అధ్యక్షురాలిగా అత్యం పుష్ప, వాసవి సీనియర్ సిటీజన్ అధ్యక్షుడిగా గుడిమెట్ల సుబ్బారావు నియమితులయ్యారు. అలాగే రీజనల్ చైర్మన్‌గా సముద్రాల కిరణ్ కుమార్‌ను నియమిస్తూ నిర?యం తీసుకున్నారు. ఈ నియామకాలు కొత్తగుండ్ల ప్రసాదరావు సమక్షంలో జరిగాయని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ కూన పవన్ కుమార్,రీజనల్ సెక్రటరీ నాళ్ళ సూర్యప్రకాశ రావు,నాళ్ళ రామారావు మాస్టర్, జూలూరు వెంకట రమణయ్య తదితర ప్రముఖులు పాల్గొని నూతనంగా నియమితులైన పదాధికారులను అభినందించారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో సామాజిక సేవా కార్యక్రమాలు మరింత విస్త ృతంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

లంకిశెట్టి కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు.

విశాలాంధ్ర, మచిలీపట్నం : నూతన సంవత్సరం వేడుకలు గురువారం స్థానిక జగన్నాథపురం లోని లంకిశెట్టి బాలాజీ కార్యాలయంలో వివిధ సంఘాలు పార్టీల కార్యకర్తల ఆధ్వర్యంలో కొత్త సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు.మచిలీపట్నం కు చెందిన జనసేన తెలుగుదేశం పార్టీ బిజెపి నాయకులు మచిలీపట్నం టు వీలర్స్ మెకానిక్ అసోసియేషన్, పట్టణ వడ్రంగి కార్మిక సంఘం,పట్టణ ఆటో వర్కర్స్ యూనియన్, పట్టణ పెయింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాది లంకి శెట్టి బాలాజీ 15వ వార్డ్ మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ పలు కేకులు కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు ఈశ్వరరావు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు లంకిశెట్టి వనజ చే కేక్ కట్ చేయించారు. ఈ సందరభేగా న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ నూతన సంవత్సరం మచిలీపట్నం అభివ ృద్ధికి నాంది ప్రస్థానం కావాలని అన్నారు. అభివ ృద్ధికి రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర జనసేన పార్టీ అధ్యక్షులు గడ్డం రాజు జోడిగుడ్ల చైర్మన్ వీరబాబు జనసేన పార్టీ నాయకులు తోట రాజేష్ సువర? కళ్యాణమందిరం అధ్యక్ష కార్యదర్శులు ఆలపాటి రమేష్ పంచపర్వాల సుబ్బారావు మిర్యాల కాపునాడు అధ్యక్షుడు గంట సురేష్ పట్టణ మెడికల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాదిరెడ్డి అంజిబాబు తదితరులు పాల్గొని లంకిశెట్టి దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బాలాజీ ముందస్తుగా ఇచ్చిన పిలుపుమేరకు పలువురు అభిమానులు పెద్ద ఎత్తున నోటు పుస్తకాలు పెన్నులు లంకిశెట్టి దంపతులకు అందజేశారు.త్వరలో పేద పిల్లలకు అవి అందించడం జరుగుతుందని బాలాజీ తెలియజేశారు.. గూడూరు పోసినవారిపాలెం పెడనకు చెందిన పలు నాయకులు నూతన సంవత్సర వేడుకలలో పాల్గొన్నారు

లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఎస్టీ కాలనీలో అన్నదానం...

నూతన సంవత్సరంలో పేదవాడు ఆకలితో ఉండకూడదని లంకి శెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు హైదరాబాద్ కు చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్లు వర్ధినిడి శ్రీకాంత్ లంకిశెట్టి దీప్తి వారి కుమార్తె వర్ధినిడి ఆశ్రిత ఆధ్వర్యంలో మచిలీపట్నం ముస్తాఖాన్ పేట లో దేవుని తోటలోని ఎస్టీ కాలనీలో గురువారం మధ్యాహ్నం రెండు వందల మంది పేదవారికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ప్రతి ఒక్కరూ పేదవారు ఉండే చోట అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పేదవాడి ఆకలి తీర్చాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విశ్రాంత ఏజీఎం ఎల్ ఎస్ ఎస్ వి డి హనుమంతరావు అన్నారు. ప్రతి ఒక్కరు సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లంకిశెట్టి హరినాథ్ బాబు, లంకిశెట్టి పద్మావతి, ఎల్. వనజ, నాగసాయి శ్రావణి, ఎల్. మౌనిక, లంకిశెట్టి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన 'అంతిమయాత్ర 'వాటిక' పేరు ప్రఖ్యాతులుగాంచిన కూచిపూడిలో స్మశాన వాటిక పరిస్థితి

పట్టించుకోని ప్రజాప్రతినిధులు.. ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు

విశాలాంధ్ర, కూచిపూడి : జాతీయ అంతర్జాతీయ స్థాయిలోపేరుప్రఖ్యాతలు సంపాదించుకున్న గ్రామం. పలు సమస్యలు ఆ గ్రామంలోనే తిష్టవేసుకున్నాయి. ఏ ప్రజా ప్రతినిధి ఆ సమస్యలపై దృష్టి సారించిన పాపాన పోలేదు ... అదే కృష్ణా జిల్లా మొవ్వమండలంలో నాట్య క్షేత్రమైన కూచిపూడి గ్రామం.నిమూడు వేలకు పైగా జనాభా గలిగిన ఈ గ్రామం సమస్యలకు నిలయంగా మారింది. ఈ సమస్యల పరిష్కారానికి అటు అధికారులుఇటు ప్రజాప్రతినిధులు ఇదిగో... అదిగో అంటూ కాలం గడపడమే తప్ప పరిష్కారం వైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదు.ఈ గ్రామానికి డ్రైనేజీ, డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక సమస్యలు ప్రధానమైనవి. అయితే వీటిల్లో మరీ ముఖ్యమైనదిఆఖరిమజిలీకి వినియోగించే స్మశాన వాటిక పరిస్థితి అధ్వాన్నంగా మారింది. గ్రామస్తులు పంచాయితీ దృష్టికి తెచ్చిన సమస్య పరిష్కారానికి నోచుకోవటంలేదు. దీనికి కారణం ఏమిటో తెలియటం లేదు. ఈ గ్రామంలోని ప్రజలుహిందూ స్మశాన వాటిక, క్రిస్టియన్స్ స్మశాన వాటిక సమస్యలతో శతమాతమవుతున్నారు. ఈ గ్రామంలో హిందువులలో చనిపోయిన వారిలో అధికంగా శ్రీకాకుళం కానీ, ఐలూరుగాని తీసుకెళ్లి కృష్ణా నది తీరం వద్ద దహనం చేస్తున్నారంటే శిథిలావస్థకు చేరిన స్మశాన వాటికే కారణం. దశాబ్దాల కాలం క్రితం గ్రామానికి ఉత్తరంగా ఉన్న భీమనది డ్రైన్ కట్టపై దీనిని నిర్మించారు. ప్రస్తుతం అది పిల్లర్స్.వద్ద, పై టాప్ వద్ద సిమెంటు పెచ్చులూడిఇనపచువ్వలు బయటపడి ప్రమాద భరితంగా తయారయింది. అది నేడో రేపో కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నట్లుగా కనబడుతోంది. ప్రతి ఒక్క వ్యక్తికి అవసరమైన ఆహారం లోకి వినియోగించే స్మశాన వాటిక దీనస్థితిలో ఉంది. ఈ విధమైన స్మశాన వాటిక మండలంలోనే కాదు జిల్లా రాష్ట్ర స్థాయిలో కూడా ఉండదన్నది బహిరంగ రహస్యం. తను నాట్యం ద్వారా అటు అధికారులను ఇటు ప్రజాప్రతినిధులను సమ్మోహనం చేస్తున్న కూచిపూడికిస్మశానదురవస్థను చూసి ప్రతి వాళ్లు ఆశ్చర్య పడుతున్నారు. అతి తక్కువ స్థలంలో అప్పట్లో దీనిని నిర్మించారు. అది వాళ్ళ రేపో పడిపోయే స్థితిలో ఉంది.హిందూ స్మశాన పరిస్థితి ఈ విధంగా ఉంటే క్రిస్టియన్స్ చనిపోతే భీమన్నది కాలవగట్టనానుకునిగోయితీసి ఖననం చేస్తున్నారు. దీని నిర్మాణానికి కొంతమంది దాతలు ముందుకు వస్తున్నా కట్టలేని పరిస్థితి ఏర్పడింది. కూచిపూడి లో స్మశాన వాటిక అభివృద్ధికి గ్రామస్తులతో పాటు పొరుగు ప్రాంతాలలో, విదేశాలలో స్థిరపడిన గ్రామస్తులు ముందుకు వచ్చి తమ సహకారాన్ని అందించాలని పలువురు ఆశిస్తున్నారు. అలాగే ఎన్డీఏ కూటమి